RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 24 ఫిబ్రవరి 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:224

# ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం..

## భద్రతకు రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది.

### మంత్రి పొంగులేటీ



1. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం.. భద్రతకు రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోనే ఆదర్శవంతమైన కొత్త పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు రెండు కొత్త పథకాలను ప్రారంభిస్తుంది. మొదటిది.. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అందరికి, పెన్షనర్లకు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుంది. ఉద్యోగులు ఒక్క రూపాయి ప్రీమియం కూడా చెల్లించకుండా ఈ పథకాన్ని అమలు చేస్తుంది. మన ప్రభుత్వం తొలిసారిగా సింగరేణిలో, ట్రాన్స్ కోలో ఉద్యోగ వర్గాలకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అక్కడ విజయవంతంగా అమలు చేసింది. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అందరికి ఈ పథకాన్ని ప్రారంభిస్తుంది.? ఈ ప్రమాద బీమా అమలుతో ఒకవేళ ఎవరైనా ప్రమాదం లో మరణిస్తే రూ.1.2 కోట్లు ప్రమాద బీమా పరిహారం అందుతుంది.? సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు. ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5 లక్షల 19 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. వీరితో పాటు 2 లక్షల 38 వేల మంది పెన్షనర్లు ఉన్నారు. మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా వర్తిస్తుంది.? అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా బ్యాంకర్ల ద్వారా బీమా అమలు చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయించింది. 2. ఉద్యోగులకు రెండో శుభవార్త.. క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూస్తున్న మరో కోరికను రాష్ట్ర కేబినెట్ ఈ రోజు నెరవేర్చింది.? ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఇఊూ) అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.? 3 లక్షల 56 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుంది.? ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయి.? అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 652 ఎంప్యానెల్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఈ పథకం వర్తిస్తుంది. దీనిపై మొత్తం 1998 వైద్య చికిత్సలు అందిస్తారు. ?ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ ఎంప్లాయీ కార్డ్ అందిస్తారు.? రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం తమ వాటాగా చెల్లిస్తారు. అంతే సమాన వాటాను ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుంది.?ఏ ఢా ది క ి ఉద్యోగులు రూ. 528 కోట్లు తమ వాటాగా చెల్లిస్తే.. ప్రభుత్వం కూడా రూ. 528 కోట్లు వాటా చెల్లిస్తుంది. మొత్తం రూ.1056 కోట్ల తో క్యాష్ లెస్ ఎంప్లాయి హెల్త్ స్కీమ్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.? దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం. కుటుంబ భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో భరోసా, నమ్మకం కల్పిస్తుందనడానికి ఈ పథకాలు నిదర్శనమని కేబినెట్ మొత్తం హర్షం వ్యక్తం చేసింది. 3. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ హాస్పిటళ్లలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాలని నిర్ణయించింది. డీఎస్‌హెచ్ బిల్లు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీంతో ఇన్నాళ్లు అటానమస్ వ్యవస్థగా ఉన్న టీవీవీపీకి, పూర్తిస్థాయి ప్రభుత్వ విభాగ హోదా లభిస్తుంది. నిధుల కేటాయింపులో ప్రాధాన్యం పెరుగుతుంది. సర్జికల్స్, మెడిసిన్స్ కొనుగోలు వేగంగా జరుగుతుంది. డాక్టర్లు, సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడంతో వైద్య సేవలు మెరుగుపడుతాయి. 4. వైద్య ఆరోగ్య శాఖలో కీలక సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో వివిధ విభాగాల పరిధిలో ఉన్న అన్ని ఆసుపత్రుల నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చర్చించింది. అవసరమైన కొత్త విధానాలపై అధ్యయనం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా గారి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయ, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డిని కమిటీలో నియమించి వారి సలహాలు సూచనలు తీసుకుంటారు. ఆసుపత్రుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు హాస్పిటళ్లలో మెడికల్ సర్వీసెస్సు, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ వేరుగా విభజించే ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. 5. హెచ్‌ఎండిఎ విస్తరణలో భాగంగా మరో నాలుగు గ్రామాలను హెచ్‌ఎండిఎ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండలంలోని చిట్టిగూడ, యావపూర్, మోమిన్ పేట మండలం టేకులపల్లి, ఎంకతాల గ్రామాలను హెచ్‌ఎండిఎ పరిధిలో చేర్చారు. 6. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాంప్రెహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (అఖీఓఖ జూప్త్రజీబవ 2) చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ఫేస్ 1 లో ఉన్న 744 కిలోమీటర్లకు అదనంగా 300 కిలోమీటర్ల రోడ్లను ఫేస్ 2లో అభివృద్ధి. మెయింటెనెన్సు చేస్తారు. రూ. 3145 కోట్ల జీ హెచ్ ఎంసీ నిధులతో ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 7. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోమంజీరా వాటర్ సప్లై స్కీమ్ ఫేస్ 1, ఫేస్ 2 ఆధునీకరణ ప్రాజెక్ట్ కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హైదరాబాద్ జల మండలి ప్రతిపాదనల మేరకు రూ. 722 కోట్ల తో ఈ ప్రాజెక్ట్ పనులకు నిర్ణయం తీసుకుంది. రూ. 282 కోట్లతో ఉస్మాన్ సాగర్ మంచినీటి పైప్ లైన్ ఆధునీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కాలం చెల్లిన పైపులు. పంప్ హౌస్ల కారణంగా దాదాపు 30 శాతం నీటి సరఫరాలో నష్టం వాటిల్లుతోంది. ఇప్పుడున్న ప్రాజెక్టు ఆధునీకరిస్తే ఈ పరిస్థితి ఆదిగమించటంతో పాటు హైదరాబాద్ సిటీలో నీటి సరఫరా మెరుగు పడుతుంది. 8. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతమున్న 69 కిలోమీటర్ల మెట్రో వ్యవస్థను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. వెంటనే అందుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ? హైదరాబాద్ మెట్రో రైల్ స్వాధీనం, సాధ్యాసాధ్యాలపై ఇప్పటికే ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. కేబినేట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినేట్ సుదీర్ఘంగా చర్చించింది. అవసరమైతే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చించాలని నిర్ణయం తీసుకుంది. ? మెట్రో ఫేజ్ 2 విస్తరణ పనులను వేగంగా ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్లో చేపట్టే ఫేజ్-2 విస్తరణకు మొత్తం మెట్రో నెట్‌వర్క్ ఒకే సంస్థ ఆధ్వర్యంలో ఉండాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మెట్రో ఫేజ్ 1 నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ మెట్రో ఫేజ్-2 విస్తరణ చేపట్టేందుకు విముఖత ప్రదర్శించింది. ి టీ లో పెరుగుతున్న ట్రాఫిక్, మెట్రో విస్తరించాల్సిన అవసరాల దృష్ట్యా ప్రభుత్వం మెట్రో ఫేజ్ 1ను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవటం అనివార్యమైంది. ? రుణభారం సహా మొత్తం రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం ఎల్ అండ్ టీకి చెల్లించి ఫేజ్ 1 ప్రాజెక్టు స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందని సబ్ కమిటీ తమ నివేదికను కేబినెట్ ముందుంచింది. ? ప్రస్తుతం మెట్రో ఆస్తుల విలువ దాదాపు రూ.19 వేల కోట్ల నుంచి రూ.22 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. దాదాపు 22 శాతం తగ్గింపు ధరకు ప్రభుత్వ మెట్రో ఫేజ్ 1 ను సొంతం చేసుకుంటుంది. ? ఫేజ్-ఎఎ ంలో భాగంగా 5 కొత్త కారిడార్లలో 76.4 కిలోమీటర్లు, ఫేజ్-ఎఎ ఃలో 3 కారిడార్లలో 86.1 కి.మీ.ల మెట్రో విస్తరణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపించింది. ఈ నిర్ణయంతో మెట్రో విస్తరణ వేగవంతమవనుంది. 9. రంగారెడ్డి జిల్లా కోహెడలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన 223.09 ఎకరాల భూమిని ుఉఎఎఅ బదలాయించాలని నిర్ణయం తీసుకుంది. ? టీజీ హౌసింగ్ బోర్డు ఆధీనంలో ఉన్న 239 ఎకరాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన పండ్ల మార్కెట్ ఏర్పాటుకు వ్యవసాయ మార్కెటింగ్ విభాగానికి రాష్ట్ర క్యాబినెట్ కేటాయించింది. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం గుమ్మడూరులో జేఎన్టీయూ అధ్వర్యంలోని ఇంజనీరింగ్ కాలేజీకి 70 ఎకరాలు, శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో 36 ఎకరాలను కేటాయించింది. నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 21 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి భూములు కేటాయించింది. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాలను రక్షణ శాఖ (డిఫెన్స్ ల్యాండ్) నుంచి తీసుకున్నందున ఇనబీజీశ్రీ లజీశ్రీబీవ నీట శ్రీజీనిట (సమాన విలువైన భూములు) కింద రక్షణ శాఖకు కాప్రా మండలంలో 153 ఎకరాలు కేటాయించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల భూమిని రాష్ట్ర క్యాబినెట్ కేటాయించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటి) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం నిర్మాణానికి ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం గ్రామంలో 20 ఎకరాలు కేటాయించింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి 3 ఎకరాల 12 గుంటలను దేవాదాయ శాఖకు కేటాయించింది. ఊఓఆం పరిధిలోని నియోపోలీస్ పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు గండిపేట మండలం కోకాపేటలో శారద పీఠానికి చెందిన స్థలాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సీవరేజీ బోర్డుకు కేటాయించడంతో పాటు శారద పీఠానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 10. క్యూర్ ఏరియాలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల దగ్గర నిర్మించిన షాప్స్ వేలం వేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులను రాబట్టుకోవడానికి ప్రయత్నించాలని చర్చించింది. 11. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యుబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇచ్చేందుకు కేబినేట్ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జన గణన (ఇవనిబబీబ) 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. హౌజ్ లిస్టింగ్ కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. రెండో దశ జన గణన ప్రక్రియ వచ్చే ఏడాది 2027 ఫిబ్రవరి లో చేపడుతారు.

## గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్ గా హైదరాబాద్'

వార్తా 2 లో

# గచ్చిబౌలిలో రూ. 1.76 లక్షలకు చదరపు గజం

### కూకట్ పల్లి బాలాజీ నగర్ లో చదరపు గజం రూ. 1.64 లక్షలు

### హౌసింగ్ బోర్డు స్థలాలకు మరోసారి డిమాండ్

### బహిరంగ వేలం ద్వారా రూ 34.27 కోట్ల ఆదాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న హౌసింగ్ బోర్డు భూములకు మరోసారి అధిక ధరలు పలికాయి. గచ్చిబౌలి ప్రాంతంలో చదరపు గజానికి రూ.1.76 లక్షలకు, కూకట్ పల్లిలో రూ. 1.64 లక్షలకు కొనుగోలు చేశారు.

నగరంలోని గచ్చిబౌలి, భౌరంపేట్, బాలాజీ నగర్, చింతల్ తదితర ప్రాంతాల్లోని మొత్తం 14 భూములను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి ఈ నెల 9 వ తేదీన హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. కెపిహెచ్ బి హోసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్ లో సోమవారం నిర్వహించిన వేలం పాటలో సుమారు 50 మంది బిడ్డర్లు పాల్గొన్నారు.

విక్రయించిన వాటిలో బౌరంపేట భూమితోపాటు, బాచుపల్లి లో ఒక ఫ్లాట్ (ఈశ్రీజీబి) మినహా మిగిలినవ్నీ ఎంఐజి, హెచ్ఐజి కేటగిరీలోని ప్లాట్లు (ఖశ్రీనీబిబ) కావడంతో వీటిని దక్కించుకోడానికి పలువురు పోటీ పడ్డారు. గచ్చిబౌలిలోని 263 చదరపు గజాల విస్తీర్ణంలోని ప్లాట్ కు రూ.50 వేల అప్ సెట్ ప్రైజ్ (కనీస ధరగా) నిర్దారించి వేలం నిర్వహించగా, దీనికి చదరపు గజం రూ. 1.76 లక్ష ల ధర పలికింది. అదే విధంగా కూకట్ పల్లి బాలాజీ నగర్ లోని 266 చదరపు గజాల విస్తీర్ణంలోని ప్లాట్ ను వేలం పాటలో రూ. 1.64 లక్షలకు కొనుగోలు చేశారు.

అలాగే చింతల్ ప్రాంతంలోని ఓపెన్ ప్లాట్లకు కూడా మంచి డిమాండ్ తో చదరపు గజం రూ.84 వేలు, రూ.74 వేల ధరలతో అమ్ముడు పోయినట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు.

అలాగే నిజాంపేటలోని సిద్ధి ఫ్లాట్ (ఈశ్రీజీబి) కు కనీస ధర రూ.15 లక్షలుగా నిర్దారించగా దీనిని వేలం పాటలో రూ. 17.70 లక్షలకు కొనుగోలు చేశారు.

అలాగే గచ్చిబౌలిలోని మరో ఫ్లాట్ (జూశ్రీనీబి) చదరపు గజం లక్ష రూపాయలు పలికింది. కాగా బౌరంపేటలోని 2600 చదరపు గజాల విస్తీర్ణంలోని భూమిని చదరపు గజం రూ.61 వేలకు అమ్ముడు పోయింది. మొత్తంగా సోమవారం నాటి భూముల విక్రయాల ద్వారా రూ.34.27 లక్షల మేర ఆదాయం వచ్చిందని వైస్ ఛైర్మన్ గౌతం వివరించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ 2026 ఆవిష్కరణ

## మార్చి 6 వేడుకలకు మంత్రి సీతక్కకు ఆహ్వానం



హైదరాబాద్, ఫిబ్రవరి 23, 2026:తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (ుఉూ) మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం?2026 కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన పోస్టర్‌ను గౌరవ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా ఢ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, మార్చి 6, 2026న జరగనున్న మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని టీజీఓ మహిళా విభాగం మంత్రి గారిని ఆహ్వానించింది. అనంతరం టీజీఓ ప్రతినిధులు ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. శ్యామ్, మహిళా విభాగం చైర్‌పర్సన్ డా. దీపా రెడ్డి . కోశాధికారి జి. శాంతిశ్రీ, శిరీష, సంతోష్, జయశ్రీ, రేవతి, డా. చైతన్య, డా. రమాదేవి, డా. శైలజ, డా. అనిత రెడ్డి, రోజా, జ్యోతి, పవిత్ర, అలివేలు, సైదమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాబలం

24 ఫిబ్రవరి 2026 మంగళవారం

## ఎగువ సభలోనూ... కమలమే

దేశంలో 12 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బలం ఏటేటా పెరుగుతోంది. అయితే రాజ్యసభలో ఇప్పటికీ బీజేపీకి సొంతంగా పూర్తిస్థాయి బలం లేదు. దీంతో మిత్రపక్షాల మద్దతుతో బిల్లులు పాస్ చేయించుకుంటోంది. అయితే ఈ ఏడాది చివరి నాటికి బీజేపీ పూర్తిస్థాయి బలం సాధించే అవకాశం ఉంది. ఇదే సమయంలో మార్చి 31 నాటికి రాజ్యసభ నుంచి మూడు ప్రాంతీయ పార్టీలు ప్రాతినిధ్యం కోల్పోనున్నాయి. మరో నాలుగైదేళ్లు మళ్లీ అడుగుపెట్టే అవకాశం కూడా లేదు.మార్చి 31 వరకు 37 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి, ఇందులో మహారాష్ట్ర (7), తమిళనాడు (6), బిహార్ (5), పశ్చిమబెంగాల్ (5), ఒడిశా (4), అస్సాం (3), తెలంగాణ?ఛత్తీస్‌గఢ్?హర్యాణ (పోలు 2), హిమాచల్ ప్రదేశ్ (1) రాష్ట్రాలు కీలకం. తెలంగాణలో కాంగ్రెస్ 2, హిమాచల్‌లో 1 సీటు ఆకలింటుంది, మిగతావి ఎన్‌డీఏకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీకి రాజ్యసభలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. గతంలో నలుగురు ఎంపీలు పార్టీకి రాజీనామా చేయడంతో వైసీపీ బలం భారీగా తగ్గింది. ఇప్పుడు ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయడంతో వైసీపీ రాజ్యసభ బలం నాలుగుకు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ఏపీ నుంచి రాజ్యసభలో ఆధిపత్యం చూపిన వైసీపీకి ఇది గణనీయమైన మార్పుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇదే సమయంలో టీడీపీ?జనసేన ?బీజేపీ కూటమి కు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ సీట్లు కూటమికే దక్కే అవకాశాలు దాదాపు ఖరారైనట్లు సమాచారం. అసెంబ్లీలో ఉన్న సంఖ్యాబలం కారణంగా ఈ సీట్లపై కూటమికి పూర్తి ఆధిక్యం ఉంది. దీంతో ఏపీ నుంచి రాజ్యసభలో కూటమి బలం ఏడు వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.రాజ్యసభకు కూటమి తరపున టికెట్లు ఎవరికి దక్కుతాయన్న అంశంపై ఇప్పటికే లోపల పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. టీడీపీ , జనసేన , బీజేపీల నుంచి ఆశావహులు ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఎవరు పోటీ చేసినా ఎంపీలు మాత్రం కూటమి నుంచే వెళ్లడం ఖాయమని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.జాతీయ స్థాయిలో కూడా పలువురు సీనియర్ నేతలు ఈ ఏడాది రిటైర్ అవుతున్నప్పటికీ, ఏపీ రాజకీయాలపై వాటి ప్రభావం పరిమితంగానే ఉంటుందని అంటున్నారు. అయితే బీజేపీ ఎన్డీయే ) అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఎక్కువగా ఉండటంతో రాజ్యసభలో వారి బలం పెరిగే అవకాశం ఉంది. దాని ప్రభావం పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపైనా కనిపించే సూచనలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే, ఈ ఏడాది రాజ్యసభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దిశను కొత్త మలుపు తిప్పే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైసీపీకి బలం తగ్గడం, కూటమికి ఆధిక్యం పెరగడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారి తీస్తుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌జేడీ, యూబీటీ, ఎన్‌సీపీ పూర్తిగా రాజ్యసభలో లేకుండా పోతాయి. ఆర్‌జేడీ బిహార్ సీటు, యూబీటీ ప్రియాంక చతుర్వేది, ఎన్‌సీపీ అజిత్ పవార్‌వర్గ సీటు కోల్పోతాయి. ఉపేంద్రగోస్వామి పదవీ ముగింపు తర్వాత బీజేపీతో సంబంధాలు పునరుద్ధరించుకుంటున్నారు,మహారాష్ట్రలో, అధికార మహాయుతి కూటమిలో సీట్ల భాగస్వామ్యం కీలకం అవుతుంది, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మరియు సునేత్రా పవార్ నేతృత్వంలోని వర్గం మధ్య చర్చలు ఫలితాలను నిర్ణయిస్తాయని భావిస్తున్నారు. బీహార్‌లో, లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్ పెరుగుతున్న ప్రభావం కూడా తుది అంకగణితంలో ఒక అంశంగా మారే అవకాశం ఉంది.ప్రతిపక్షాలకు మహారాష్ట్ర ఒక సవాలుగా ఉంటుంది, శరద్ పవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలోని ఆయన వర్గం నుండి ఫౌజియా ఖాన్, శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ నుండి రజనీ పాటిల్ వంటి ప్రముఖ నాయకులు తమను ఎన్నుకుంటారని ఆశిస్తున్నారు. ఒకే ఒక అభ్యర్థికి మాత్రమే గెలిచే అవకాశం ఉంది మరియు ఖచ్చితమైన సీటు కోసం పోటీ తీవ్రంగా ఉంటుంది.ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనని శరద్ పవార్ గతంలో చెప్పినప్పటికీ, ఇప్పుడు ఆయన పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇండియా అలయన్స్ కు రెండో నిరాశ బీహార్ నుంచి ఎదురయ్యే అవకాశం ఉంది, అక్కడ కూడా ఒకే అభ్యర్థి గెలవగలరు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల దారుణమైన ప్రదర్శన తర్వాత, వారు మరో రెండు స్థానాలను కోల్పోయే అవకాశం ఉంది.మూడు సీట్లు ఖాళీగా ఉన్న అస్సాం మరియు నాలుగు సీట్లకు ఎన్నికలు జరిగే ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో కూడా బిజెపి స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది.హర్యానా ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఆ పార్టీ అనుకూలమైన స్థితిలో ఉంది, అక్కడ రెండు స్థానాలు చొప్పున గెలుచుకోనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో, బిజెపి కనీసం ఒక స్థానాన్ని గెలుచుకుంటుందని భావిస్తున్నారు, అయితే తమిళనాడులో ప్రస్తుత బ్యాలెన్స్ మారదు.భారత కూటమికి తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ నుండి మాత్రమే ఉపశమనం లభిస్తుంది. తమిళనాడులో, వారు గరిష్ట సంఖ్యలో సీట్లు పొందుతారని భావిస్తున్నారు.తమిళనాడులోని ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు సీట్లలో నాలుగు తృణమూల్ కాంగ్రెస్‌కు వెళ్తాయి. తెలంగాణలోని రెండు స్థానాలను, ఛత్తీస్‌గఢ్ మరియు హర్యానాలలో ఒక్కొక్క స్థానాన్ని, హిమాచల్ ప్రదేశ్ నుండి ఒకే ఒక స్థానాన్ని కాంగ్రెస్ నిలుపుకుంటుంది.245 మంది సభ్యులున్న ఎగువ సభలో ప్రతిపక్షానికి 79 మంది ఎంపీలు ఉన్నారు -- కాంగ్రెస్ నుండి 27 మంది, తృణమూల్ కాంగ్రెస్ నుండి 12 మంది, డిఎంకె నుండి 10 మంది, ఆర్జెడి నుండి 5 మంది, సమాజ్ వాదీ పార్టీ మరియు సిపిఎం నుండి 4 మంది, మరియు ఇతర ప్రతిపక్ష పార్టీల నుండి ఎంపీలు ఉన్నారు. ప్రస్తుత పరిస్థితిలో, ఇండియా అలయన్స్ నుండి గరిష్టంగా 14 మంది అభ్యర్థులు గెలవగలరు.ఇది మొదటిసారి ప్రధాన విపక్షాలకు 'జీరో ఎంపీలు' స్థితిని తెచ్చిపెడుతుంది.నీరజ్ దాంగీ, అభిషేక్ సింఘ్వీ, మల్లికార్జున ఖర్గే, దిగ్విజయ్ సింగ్ పదవీలు ముగుస్తున్నాయి. ఎమ్మెల్యే బలం లేకపోవడంతోమళ్లీ ఎంపిక అసాధ్యం. ఖర్గేకు మరో అవకాశం ఉండవచ్చు. కానీ దాంగీ రాజస్థాన్ లేదా హిమాచల్ అవకాశాలు మాత్రం అనిశ్చితంగా ఉన్నాయి, ఇది వారి రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ బలం కొనసాగినా, మిగతా రాష్ట్రాల్లో బీజేపీ?మిత్రాలు ఆధిక్యం సాధిస్తాయి. అసెంబ్లీ ఎన్నికలు జరగకపోతే ప్రతిపక్షాలు రాజ్యసభలో బలహీనపడతాయి, ఇది బీజేపీకి చట్టాల ఆమోదంలో స్వేచ్ఛను ఇస్తుంది.

## మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు: ఎమ్మెల్యే నాయిని..



**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి** బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ కాంగ్రెస్ కార్యకర్తపై జరిగిన దాడి ఘటనపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అధికారం కోల్పోయినా కొంతమంది ప్రతిపక్ష నేతలు ఇంకా గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ కాలంలో అధికారులపై దాడులకు పాల్పడిన నాయకత్వం ఇప్పటికీ అదే స్వభావంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. బి ఆర్ ఎస్ కార్పొరేటర్ మా కాంగ్రెస్ కార్యకర్తపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.గతంలో తోట పవన్‌పై జరిగిన దాడిని కూడా గుర్తుచేస్తూ, ఇది ఒంటరి ఘటన కాదని, క్రమపద్ధతిలో జరుగుతున్న దాడుల శ్రేణిలో భాగమని అన్నారు. నిన్నటి ముఖ్యమంత్రి పర్యటనపై అవాకులు చెవాకులు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. మా ప్రభుత్వం ప్రజల పక్షాన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సందర్భంలో ఓపిక పాటించాలని సూచిస్తున్నప్పటికీ, ఆ సహనాన్ని ప్రతిపక్షాలు బలహీనతగా భావిస్తున్నాయని నాయిని వ్యాఖ్యానించారు. ఇకపై కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.ప్రతిపక్ష నేతలు కులం, ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర పోలీస్ శాఖ ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిన్నటి ఘటనలో మా కార్యకర్త ప్రాణాపాయం జరిగి ఉంటే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.వినయ్ భాస్కర్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, రాజకీయ లాభాల కోసం జిల్లాను ముక్కలు చేశారని ఆరోపించారు. గతంలో భద్రకాళి ఆలయ పరిసరాల్లో గుడిసెల తొలగింపుపై తీర్మానం చేసింది అదే నాయకత్వమని, ఇప్పుడు అమ్మవారి పేరుతో రాజకీయాలు చేయడం ద్వంద్వ వైఖరని పేర్కొన్నారు. భద్రకాళి అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఆపాలని సూచించారు.ప్రశాంత నగరాన్ని అస్థిరపరిచేలా వ్యవహరిస్తే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అనేక హింసాత్మక ఘటనలకు కూడా అదే నాయకత్వం ప్రోత్సాహం ఇచ్చిందని ఆరోపించారు.పదేళ్ల అధికార కాలంలో కాలనీ, డివిజన్ స్థాయి సమస్యలపై దృష్టి సారించని వారు ఇప్పుడు ప్రజా ప్రయోజనాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అక్రమ సంపాదనలతో రాజకీయాలు చేయడం ఆపాలని హెచ్చరించారు.అధికారంలో ఉన్నప్పటికీ మా సహనం బలహీనత కాదని, అభివృద్ధి మా సిద్ధాంతమని, కక్షపూరిత రాజకీయాలు మా స్వభావం కాదని స్పష్టం చేశారు. కార్యకర్తల రక్షణ విషయంలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బిఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి ప్రజాబలం ప్రతినిధి 23** సోమవార ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల పాకాల మౌనిక హరీష్ యాట శివ బిజిని కళ్యాణి మధు లను సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బి ఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసి అత్యధిక స్థానాలను గెలిపించుకునేలా మండల పరిషత్ ను జిల్లా పరిషత్లను అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చినారు కార్యక్రమంలో బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్ మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గేదపాక నాగరాజు మాజీ కౌన్సిలర్ బేతి రాములు పాశికంటి శ్రీనివాస్ కూతటి అంజన్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సీస రాజేష్ గౌడ్ వార్డు అధ్యక్షులు సిస సత్తయ్య గౌడ్ ఎండి ఫయాజ్ ఆంజనేయులు మొరిగాడు సుజాత టింకు బెదరకోట దుర్గేష్ దుర్గ గణేష్ గట్టు శీను పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్ గా 'హైదరాబాద్'

### రెడీ టూ వర్క్ ఫోర్స్' గా తెలంగాణ యువత ఆవిష్కరణలకు ఊతమిచ్చే ఇన్నోవేషన్ ఎకో సిస్టం 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

అందుకోసం... పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో అంతర్జాతీయ బీమా దిగ్గజం హార్ట్ ఫోర్డ్ 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ విస్తరణలో భాగంగా రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్డ్ ఫోర్ట్ హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్‌లో మన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆధునిక బీమా రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందన్నారు. నగరంలో ఇప్పటికే 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు(జీసీసీ) సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, డాజన్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, హెచ్ సీఏ హెల్త్ కేర్, సిటిజన్స్ బ్యాంక్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. వీటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్స్‌కు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా మార్చేలా అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పారదర్శక పాలన, సమర్థవంతమైన నాయకత్వం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సంస్కరణలు, ఆధునిక డిజిటల్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి తదితర అంశాలు హార్ట్ ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా ఎంచుకునేందుకు దోహదపడుతున్నాయన్నారు. తాజాగా ప్రారంభించిన ఈ కార్యాలయం యూఎస్ లోని హార్ట్ ఫోర్డ్, చికాగో, షార్లెట్, కొలంబస్ లో ఉన్న టెక్నాలజీ కేంద్రాలకు అనుబంధంగా పని చేస్తూ... ఏఐ, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెవలప్ మెంట్ పై దృష్టి సారిస్తూ 'ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్ హబ్ ' గా పని చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో హార్ట్ ఫోర్డ్ ప్రెసిడెంట్ మోరిస్ టూకర్, చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ క్లైర్ బర్న్స్, సీఐవో శేఖర్ పన్నాల, హార్ట్ ఫోర్డ్ ఇండియా ఎండీ అండ్ హెడ్ సూర్య తమ్మిరాజు, సీటీవో ఇమ్రాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి:

కరీంనగర్ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 367 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థకు 41, హౌసింగ్ శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ బాబు, ఏవో సుధాకర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పసి కందును కొట్టి చంపిన పెత్తనీ దారులను కటి నంగా శిక్షించాలి

### పిఓడబ్లు జాతీయ అధ్యక్షురాలుసంపంగి పద్మక్క, ప్రధాన కార్యదర్శి వెలుగు వనిత డిమాండ్




హైదరాబాద్ ఫిబ్రవరి 23 :నగర కర్నూలు జిల్లా కుమ్మర మల్లన్న జాతరలో దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబం పై దాడి చేసి, రెండేళ్ల పసికందును కళ్ళతో తన్ని నేలకేసి కొట్టి హత్య చేసిన అగ్రకుల పెంతందరాలను కటినంగా శిక్షించాలని జానీలి విముక్తి జాతీయ కార్యదర్శి వెలుగు వనిత ప్రసిడెంట్ సంపంగి పద్మక్క ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వ న్నీ డిమాండ్ చేశారు,బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు,జాతరలో దైవ దర్శనం కోసం వెళ్తున్న కారణంతో బాలికతో పాటు వేళ కూనీదా చేసిన అగ్రకుల పెంతందరాలు,కులం పేరుతో దూషిస్తూ రజక కుటుంబం దైవ దర్శనం జీర్ణించుకోలేని అగ్రవర్ణాల కుల దురహంకారంతో రెండేళ్ల పాపా అని చూడ కుండా కళ్ళతో తన్ని,బండకేసి కొట్టి చంపడం సభ్య సమాజం తలా దించుకునేలా ఉందన్నారు ,బాధిత కుటుంబానీ పైనే పోలీస్ కేసు పెట్టడం దారుణం ,వేలాది మంది ప్రజల ముందే గణేష్ అనే వ్యక్తిని గదిలో బంధించి చిత్ర హింసలకు గురి చెయ్యడం పోలీసులు నిర్లక్ష్యం రాష్ట్ర నీ లో కింది కులాల పై హత్యలు,దాడులు,హత్యాచారాలు పెరిగి పోయాయని పేర్కొన్నారు ,వీటిని రాష్ట్ర ప్రభుత్వం అదుపు చేయక పోతే ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు

## విజయ వినాయక దేవాలయంలో సామూహిక ఉచిత బ్రాహ్మణ ఉపనయనాలు



బాసర ఫిబ్రవరి 23 బాసర క్షేత్ర స్థిత శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము మరియు శైవ మహాపీఠం జంట నగర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ దీనదయాళ్ నగర్ లోని విజయ వినాయక దేవాలయంలో సామూహిక ఉచిత బ్రాహ్మణ ఉపనయన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగినవి. శ్రీ శారదాంబ వేద విద్యాలయం మరియు శ్రీ వేంకటేశ్వర విద్యారణ్య వేద విద్యాలయం ఘన పాటులు వచ్చి ఉపనయనము చేసుకున్న బ్రాహ్మణ వటువులను వేద స్వస్తి తో ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జాతీయ అంతర్జాతీయ వాస్తు శాస్త్రజ్ఞులు మరియు శైవ మహాపీఠం అధ్యక్షులు ఎం. ఎం. వి .రావు కి ఉత్తమ ఆధ్యాత్మిక సామాజిక సేవా పురస్కారాన్ని శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల సంధ్యా అంబికానాధ శర్మ లు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కోటేశ్వర ప్రసాద్,ములుగు మల్లికార్జున ,తాటికొండ నాగ మల్లికార్జున వీర భద్ర ప్రసాద్, యువటూరి అభిషేక్, మంచళ్ళ శ్రీనివాస్ రావు, బాలసుబ్రమణ్యం గణేష్,జగర్లపూడిశ్రీనివాసరావు, అన సింగరాజు అరగోపాలరావు ,కుందర్తి సత్య ప్రభు, ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గడ్డిన్నారంపండ్ల మార్కెట్ అధికారుల నిర్లక్షం..

### రైతు ల కంఠ ఘోష..సామాజిక విశ్లేషకులు సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ గౌడ్.



హైద్రాబాద్ ఫిబ్రవరి 23 దక్షణ భారత దేశం లో అతి పెద్ద దైనా గడ్డి అన్నారం పండ్ల మార్కెట్,, సుమారుగా 199 ఎకరాల విస్తీరణంలో దీని గత ప్రభుత్వం నిర్మించింది. ఇదే మార్కెట్ ను కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపుగా 200కోట్ల రూపాయల వ్యయం తో తాత్కాలిక షెడ్లు వేసి నిర్మించారు. వేసిన మూడు నెలలకే గాలి దూ మరం తో లేచి పోయింది. అదే మార్కెట్ ఇప్పుడు బాటసింగారం లో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ప్రముఖ పాత్ర పోషించిన మాజీ మంత్రి కే టి అర్ కన్ను సైగలో నడిచింది. దాదాపు గా 60 ఎకరాల ప్రభుత్వ భూమి నీ హెచ్ ఎండి స్వాధీనం చేసుకొని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించింది. ఇప్పుడు పండ్ల మార్కెట్ నెలకు 66లక్షలు రూపాయలు సదరు ప్రైవేట్ సంస్థకు అద్దె కింద చెల్లిస్తుంది.లిజు దక్కించుకున్న సంస్థ మాజీ మంత్రి, ప్రస్తుత సిరిసిల శాసన సభ్యులు కే టీ అర్ కు బింగాలా మహేష్ కోమటి అత్యంత సన్నిహితులు కావడం విశేషం. సదరు సంస్థ (ఊఓఅం) హైద్రాబాద్, మెట్రో డెవలప్మెంట్ సంస్థ ఒప్పందం ప్రకారం మార్కెట్ లో సుపర్ స్పెషా లిటీ ఆసుపత్రి, సబ్సిడీ మీద భోజన లు, ఇతర రాష్ట్రాల రైతుల నుండీ వచ్చిన రైతులకు రెస్ట్ రూంలు, మరుగు దొడ్లు, స్నానపు గదులు, మోడరన్ టైపు లో నిర్మించాలనే నిబంధన లో ఉంది. కానీ అక్కడ ఇవేమి కానిపించావు. అంత మైదానం ప్రాంతం, చెత్త చెదారం, సూదురా ప్రాంతాల నుండీ వచ్చే రైతులు, ఎక్కడ నీడ కానిపిస్తే అక్కడే సేద తీర్చుకుంటున్నారు. కానీసం ఈ ప్రభుత్వమైనా ఈ మార్కెట్ మీద దృష్టి పెట్టి రైతులకు మెరుగైనా వసతులు కాల్పించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వంజరులకు జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 'బ్లాక్ డే'






**తెలంగాణ ఫిబ్రవరి 23 (ప్రజాబలం ప్రతినిధి)** వంజరి సమాజానికి గతంలో ఉన్న ఎస్టీ (గా) హోదాను తొలగించి, ఆ వర్గానికి జరిగిన చారిత్రక అన్యాయాన్ని నిరసిస్తూ సామాజిక కార్యకర్త వెంకట్ రమణ వంజరి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వంజరి సంఘాల ఆధ్వర్యంలో 'బ్లాక్ డే' నిర్వహించారు. నిజామాబాద్, నిర్మల్ మరియు మేడ్చల్ జిల్లాల్లో వంజరి కులస్థులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టారు.నిజామాబాద్ జిల్లా: కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ గ్రామంలో వంజరి కులస్థులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు చేరి, నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతుల్లో నల్ల జెండాలు పట్టుకొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా: నిర్మల్ జిల్లా వంజరి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 'బ్లాక్ డే' పాటించారు. జిల్లా అధ్యక్షులు మాస్టర్ వర్ వీర అర్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ జిల్లా: మేడ్చల్ వంజరి సంఘం ప్రధాన కార్యదర్శి ఎదుగని శ్రీనివాస్ రావు వంజరి (జూఖీ) నాయకత్వంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మేడ్చల్ తహసీల్దార్‌కు సమర్పించారు. గత 45-47 సంవత్సరాలుగా తమ సామాజిక వర్గానికి విద్యా, రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక రంగాల్లో తీవ్ర వివక్ష ఎదురవుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వంజరి సమాజానికి గతంలో ఉన్న ఎస్టీ (గా) హోదాను వెంటనే పునరుద్ధరించాలి. తమకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి న్యాయం చేయాలి. ఈ కార్యక్రమాల్లో కరిపె వినోద్, బలాజ్ రాజేశ్వర్, ఎదుగని చంద్రశేఖర్ రావు, ఆరే నన్నీ కుమార్, ధాత్రిక లింగం, కానుకంటి కిరణ్ మరియు వంజరి సంఘం కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంరాజీనామాచేయాలి!



హైద్రాబాద్ ఫిబ్రవరి 23 :నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీలకు చెందిన రజక (చాకలి) కుటుంబాన్ని వేధించి అభం శుభం తెలియని శిశు వును చంపివేసి, అత్యంత నీచానికి పాల్పడ్డ దురంహంకార 'రెడ్లను' వెంటనే ఎన్ కౌంటర్ చేయాలని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కన్వీనర్ భారత్ సుదర్శన్ డిమాండ్ చేసారు.ఈ భూమ్మీద బతకడానికి వాళ్లకి ఎలాంటి అర్హత లేదని,ముఖ్యమంత్రి జిల్లాలోనే ఈ ఘటన జరగడం ఘోరమని, నైతిక బాధ్యత వహిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేసి,దోషులకు కఠిన శిక్ష పడేలా చేయాలని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కోరింది.దురంహంకార 'రెడ్ల' ఇండ్లల్లో గానీ, వారి దగ్గర గానీ.. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు పనిచేయవద్దని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' సూచించింది.

## రజకులపై దాడి చేసిన నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి , 14.బిసి సంఘాల డిమాండ్



హైద్రాబాద్ ఫిబ్రవరి 23 నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపడికి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.సోమవారం బిసి భవన్ లో నగర్ కాకర్నూల్ సంఘటనపై 14 కుల సంఘాలు సమావేశమైనాయి.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశమ్ లో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కుటుంబ సభ్యులు దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాళ్ళపై పడి దండం పెట్టిన శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, సతీష్ రెడ్డి కాళ్లపై మొక్కిన కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు. పసిపాప కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని అన్నారు.ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం సరైనది కాదన్నారు. పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు పోరాటంకొనసాగుతుందనిరాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ అవమానకర దౌర్జన్య కొండపై బి.సి సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నెలలు నిండిన పసిబిడ్డని నిర్ధక్యంగా దురఅహంకారంతో హత్య చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరి హహరమ్ చెల్లించాలని డిమాండ్ చేశారు.నిఖిల్.పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ర్యాగ అరుణ్ కుమార్‌నీలం వెంకటెస్‌జిల్లపల్లి అండపగళ్ళ సతీష్ఉ.అనంతయ్యఅ.రాజేందర్‌పర్లగోర్ల మోడీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల పంపిణీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి – 23 (ప్రజాబలం ప్రతినిధి)**లైసెన్సుడు సర్వేయర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో సోమవారం 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు చెందిన 66 మంది సర్వేయర్లకు లైసెన్సులు గతంలో అందజేసిందని గుర్తు చేశారు. గత ఏడాది జిల్లాకు చెందిన సివిల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 50 రోజుల పాటు శిక్షణ ప్రభుత్వం అందించిందని, వారిలో శిక్షణ పూర్తి చేసుకొని పరీక్షలో పాస్ అయిన 25 మందికి లైసెన్స్ పత్రాలను అందించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ పొందిన వారు అందరూ వారికి కేటాయించిన మండలాల్లో అందుబాటులో ఉండాలని, ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, నటరాజ్ సిబ్బంది ఉన్నారు.

# వైసీపీకి తలనొప్పిగా స్లోగన్

విజయవాడ, ఫిబ్రవరి 23, సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం? ఇది సిగరెట్ ప్యాకెట్ పైనే ఉంటుంది. చాలామందిని ఆలోచింపజేస్తుంది కూడా. అయితే సిగరెట్ కు ఎడిక్ట్ అయినవారు మానుకో లేరు కానీ.. ఈ స్లోగన్ చదివిన వారు మాత్రం కాస్త దూరంగానే ఉంటారు. అయితే రాజకీయంగాను ఇప్పుడు అదే స్లోగన్ వినిపిస్తోంది. సాధారణంగా పొలిటికల్ స్లొగన్స్ బలంగా వెళ్తాయి ప్రజల్లోకి. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి విషయంలో.. రావాలి జగన్.. కావాలి జగన్ అనే స్లోగన్ బలంగా వెళ్ళింది ప్రజల్లోకి. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు దోహద పడింది. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అనే నినాదం తో ముందుకు వెళ్ళింది తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో. ఘనవిజయం సొంతం చేసుకుంది. పొలిటికల్ స్లొగన్స్ తో పాటు రాజకీయ పార్టీల పాటలు ఇప్పుడు చాలా ప్రభావితం చేస్తున్నాయన్నమాట.మరోవైపు తాజాగా ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఒక పొలిటికల్ స్లోగన్ ను బయటకు తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆరోగ్యానికి హానికరం అనే ట్యాగ్ ను జత చేశారు. ఈ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హానికరం అన్న మాట అనేసారు. అది ఇప్పుడు టిడిపి కూటమి శ్రేణుల్లోకి బలంగా వెళ్ళింది. తటస్థులతో పాటు వైసిపి వ్యతిరేకులకు ఎంతగానో ఆకర్షిస్తోంది ఈ నినాదం. వైసిపి హయాంలో.. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి సైకో అని వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి అనుకున్న స్థాయిలో దీనిపై రియాక్షన్ రాలేదు. క్రమేపి ఈ సైకో అనే పదం కూటమి పార్టీల వాడుక అస్త్రంగా మారిపోయింది. సామాన్యులు సైతం సైకో నినాదంతో వైసిపి చర్యలను తప్పుపట్టేవారుజగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళిపోయింది అనే మాట కూడా ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరుగున పడేసారన్న విమర్శ ఉంది. అప్పట్లో బీజేపీ నేత పురందేశ్వరి జగన్ చేసిన అప్పులను ప్రస్తావించారు. పెద్ద ఎత్తున విమర్శలు చేయడంతో.. అప్పుల ప్రభుత్వం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్ళిపోయింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎక్కువగా డ్యామేజ్ చేసేది ఈ స్లొగన్స్. తాజాగా పయ్యావుల కేశవ్ చేసిన.. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే నినాదం కూడా.. ఓ రేంజ్ లో ప్రభావం చూపడం ఖాయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# రాజకీయాలకు అతీతంగా లోకేశ్



విజయవాడ, ఫిబ్రవరి 22 ప్రస్తుత రాజకీయాల్లో పార్టీల మధ్య వైరం, విమర్శలు సర్వసాధారణం. కానీ, ప్రజాప్రతినిధి అంటే కేవలం తన పార్టీ వారికి మాత్రమే కాదని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. రాజకీయ రంగులు చూడకుండా, మానవత్వమే పరమావధిగా ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, సోషల్ మీడియాలో ఆ పార్టీ తరపున చురుగ్గా ఉండే భాస్కర్ అనే యువకుడి తండ్రి ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడానికి భాస్కర్ తన వద్ద ఉన్న శక్తినంతా ధారపోశాడు. అయితే, వైద్య ఖర్చులు భారమవ్వడంతో ఆందోళన చెందిన అతను, నిస్సహాయ స్థితిలో తన పార్టీ అధినేత వైఎస్ జగన్‌తో పాటు మంత్రి నారా లోకేష్‌ను కూడా ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా సాయం కోరాడు.భాస్కర్ ట్వీట్ చూసిన వెంటనే మంత్రి లోకేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. అతను తనను గతంలో ఎంతగా విమర్శించాడు లేదా ఏ పార్టీకి చెందినవాడు అనే విషయాలను పక్కన పెట్టి, ఒక సాటి మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యం అని భావించారు. “మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మా టీమ్ మిమ్మల్ని సంప్రదించి అవసరమైన సహాయం అందిస్తుంది” అంటూ భరోసా ఇచ్చారు.చెప్పినట్లుగానే లోకేష్ తన వ్యక్తిగత బృందాన్ని రంగంలోకి దింపారు. వెంటనే బాధితుడి కుటుంబాన్ని సంప్రదించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు, టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి స్థాయి వ్యక్తి స్వయంగా ఫోన్ చేయించి సాయం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది.ఈ ఘటన నారా లోకేష్‌లోని పరిణతి చెందిన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తోంది. ఎన్నికల సమయంలో విమర్శలు ఉండవచ్చు, కానీ కష్టం వచ్చినప్పుడు మాత్రం అందరూ ఒక్కటే అనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు. ప్రభుత్వం అనేది అందరిది అని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రాధాన్యత అని ఆయన నిరూపించారు. సోషల్ మీడియాలో దూషణలు చేసుకునే కార్యకర్తలకు, నాయకులు ఒకరికొకరు ఎలా గౌరవించుకుంటారో, ఎలా సాయం చేసుకుంటారో ఈ ఘటన ఒక కనువిప్పులా నిలిచింది.లోకేష్ చేసిన సహాయానికి భాస్కర్ చలించిపోయాడు. “థ్యాంక్యూ నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితిని చూసి ఒక అన్నలా సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు” అంటూ తిరిగి ట్వీట్ చేశాడు. ఆపద సమయంలో పార్టీ జెండాలు కాదు, మనిషికి మనిషి తోడవ్వడమే ముఖ్యమని అతను కూడా గ్రహించాడు.నారా లోకేష్ చేసిన ఈ చిన్న సాయం ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఇలాంటి మానవీయ విలువలే నాయకుడిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయి. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పిన లోకేష్ స్పందన నిజంగా అభినందనీయం. ఈ తరహా రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు

# అనంతబాబు అడ్డంగా ఇరుక్కున్నట్టేనా

రాజమండ్రి, ఫిబ్రవరి 22 ఏపీ పాలిటిక్స్‌లో సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ట్విస్టులే ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. నాలుగేళ్లుగా ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న మర్డర్ కేసుపై..లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ కేసు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటైనట్లుగా బిహేవ్ చేశారని మండిపడింది. దర్యాప్తులో పోలీసుల తీరును తప్పుబట్టిందినిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోందని..ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది కోర్టు. అనంతబాబుకు బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు వేయడంలో ఆలస్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కైనట్లు స్పష్టం అవుతుందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబర్ 18లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేసి, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ ఆఫీసర్‌ను ప్రత్యేకంగా నియమించాలని కూడా ఆదేశించింది కోర్టు. 2022 మే 19న ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది.ఈ కేసులో ఆరోపణలు ఫేస్ చేస్తున్న అనంతబాబు బెయిల్ మీదున్నారు. ఇప్పుడాయన అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. హత్యలో అనంతబాబు భార్య ప్రమేయం ఉందని ఆరోపించిన సిట్..చార్జిషీట్‌లో ఆమెను ఏ-2గా పేర్కొంది. ప్రస్తుతం అనంతబాబు సతీమణి లక్ష్మీదుర్గ కూడా పరారీలో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే నిందితుడు 2022 నుంచి మధ్యంతర బెయిల్ మీదున్నా..ఇప్పటికీ దర్యాప్తు పూర్తి కాకపోవడం ఏంటంటూ సుప్రీంకోర్టు మండిపడింది.ఇది పోలీసుల నిర్లక్ష్యం కాకపోతే మరేమిటని కూడా ప్రశ్నించింది. సాక్షులను బెదిరించడానికి ప్రయత్నించినా, ఆధారాలను మాయం చేయాలని చూసినా బెయిల్ రద్దు చేస్తామని హెచ్చరించింది కోర్టు. అయితే లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో నాడు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన పోలీసుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ ఘటన జరిగినప్పుడు కాకినాడ జిల్లా ఎస్పీగా ఉన్న రవీంద్రనాథ్‌రెడ్డితో పాటు..అప్పటి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు భీమారావు, మురళీ, సీఐ మురళీకృష్ణరెడ్డిపై వేటు తప్పదని పోలీస్ శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.కీలక పోలీస్ ఆఫీసర్లు.. డ్రైవర్ సుబ్రహ్మణ్యం మర్డర్‌ను.. అనుమానాస్పద హత్యగా నమోదు చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు ఉన్నాయి. బాధితులు, దళిత సంఘాల ఆందోళనలతో కేసును హత్య కేసుగా మార్చారు. కానీ, అనంతబాబును అరెస్ట్ చేయడానికి కనీసం ప్రయత్నం చేయలేదని అప్పట్లో పెద్ద దుమారం నడిచింది. పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు రావడంతో తప్పని పరిస్థితుల్లో అనంతబాబును అరెస్ట్ చేశారన్న విమర్శలు వచ్చాయి.అనంతబాబు అరెస్టు సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు కాంట్రవర్సీ అయింది. నిందితుడిగా ఆరోపిస్తున్న వ్యక్తిని జిల్లా ఎస్పీ అనంతబాబు గారు అని సంబోధించడం హాట్ టాపిక్ అయింది. హత్య జరిగిన ఘటనా స్థలిలో సీసీ ఫుటేజీలను..నిందితుల కాల్ రికార్డులు సేకరించలేదని..గూగుల్ టేకవుట్ కోసం సకాలంలో ప్రయత్నించాల్సి ఉన్నా, కావాలని లేట్ చేశారని ఎన్నో అలిగేషన్స్ ఉన్నాయి. హత్య తర్వాత అనంతబాబు నుంచి పోలీసులు సీజ్ చేసిన ఫోన్‌ను ఇప్పటికీ ఓపెన్ చేయలేదని అంటున్నారు.పైగా అనంతబాబుకు నేర చరిత్ర లేదంటూ చార్జిషీటులో మెన్షన్ చేసి..బెయిల్ రావడానికి మార్గం సుగమం చేశారన్న విమర్శలు వచ్చాయి. ఫైనల్‌గా ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు మరింత స్పీడప్ అయ్యే అవకాశం ఉంది. కోర్టు అనంతబాబు బెయిల్‌ను కంటిన్యూ చేయడంతో..ఏ-2గా ఉన్న ఆయన భార్య లక్ష్మీదుర్గను అరెస్ట్ చేసేందుకు పోలీసులు రెడీ అవుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక అప్పటి పోలీస్ అధికారులపై వేటు వేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది. అనంతబాబు డ్రైవర్ హత్య కేసు ఇంకా ఎన్ని మలుపులు తీసుకుంటుందో.? ఏం జరగబోతుందో వేచి చూడాలి మరి.

# ఆ నాలుగు సీట్ల కోసం 40 మంది పోటీ

విజయవాడ, ఫిబ్రవరి 22, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి రాజ్యసభ వైపు మళ్లింది. వచ్చే జూన్ నెలలో ఖాళీ కాబోతున్న నాలుగు స్థానాలు అటు ఢిల్లీలోనూ, ఇటు అమరావతిలోనూ వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయం. అయితే, ఆ సీట్లు ఎవరికి దక్కుతాయి? అధినేతల మనసులో ఉన్న ఆ అదృష్టవంతులు ఎవరు? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నకూటమిలోని మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. మొత్తం 4 స్థానాల్లో టీడీపీ 2, జనసేన 1, బీజేపీ 1 చొప్పున పంచుకోబోతున్నాయి. వైఎస్సార్సీపీకి చెందిన అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీ సీట్లు ఖాళీ అవుతుండడంతో ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కసరత్తు వేగవంతమైంది.టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి ప్రస్తుత సభ్యుడు సానా సతీష్ కు దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఇక మిగిలిన ఒక్క సీటు కోసం అమరావతిలో భారీ ఎత్తున లాబీయింగ్ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే వర్ల రామయ్య ఈ రేసులో ముందున్నారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీ జనార్ధన్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వీళ్లు కాకుండా పలువురు యువకులు కూడా రాజ్యసభ సీటు ఆశిస్తున్నారు. 2024 ఎన్నికల్లో సోషల్ మీడియా బాధ్యతలు చూసి, పార్టీ గెలుపుకు దోహదపడిన చింతకాయల విజయ్ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక లోకేశ్ స్నేహితుడు కిలారి రాజేష్ పేరు కూడా వినిపిస్తోంది.

మరోవైపు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో కీలకంగా ఉండే సురేశ్ కోనేరు పేరు కూడా అమరావతిలో వినిపిస్తోంది. అంతేకాక భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ కూడా సీటు ఆశిస్తున్నారు.ఇక జనసేన కోటాలో ఒక సీటు ఉండటంతో ఆశావహుల జాబితా చాంతడంత ఉంది.

ఇటు పవన్, అటు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖాయమైందనే ప్రచారం చాలారోజులుగా వినిపిస్తోంది. అయితే ఇప్పుడు పవన్ కల్యాణ్ ఆలోచన మారినట్లు సమాచారం. సినిమా ఇండస్ట్రీ నుంచి ఓ ప్రముఖుడిని రాజ్యసభకు పంపించే ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు సమాచారం. ఒకవేళ అది జరగకపోతే? పార్టీ గళాన్ని వినిపిస్తున్న వేములపాటి అజయ్ కుమార్ లేదా పార్టీ కోసం త్యాగాలు చేసిన ఇతర సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలించే అవకాశం ఉంది.ఇక బీజేపీ తన సీటును సామాజిక సమీకరణాలకు వేదికగా మార్చుకోబోతున్నట్టు తెలుస్తోంది.

ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అండగా నిలిచిన మందకృష్ణ మాదిగ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే అగ్రనాయకత్వం ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. మందకృష్ణకు టీడీపీ, జనసేన కూడా సంపూర్ణ మద్దతు తెలిపినట్లు సమాచారం.జూన్ లో పదవీకాలం ముగుస్తున్నప్పటికీ, ముందస్తుగానే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని కూటమి భావిస్తోంది. ఫిబ్రవరి ఆఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఈ పేర్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఈ నాలుగు సీట్ల కేటాయింపు కూటమిలోని అంతర్గత సమీకరణాలను, భవిష్యత్తు రాజకీయాలను ప్రతిబింబించబోతోంది.

## అక్రమ సంబంధం ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన భార్య

చేవెళ్ల అక్రమ సంబంధం పెట్టుకున్న భార్య ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘటన జరిగింది. నిద్రిస్తుండగా దిండుతో ఊపిరాడకుండా చేసి భర్తను చంపింది. భార్య రాజేశ్వరి, ప్రియుడు శరత్ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదుతో వచ్చిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది.సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. శంకర్పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారగూడం కృష్ణ (35), జీడిమెట్లకు చెందిన రాజేశ్వరిని 2018లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేవెళ్లలోని చంద్రారెడ్డినగర్లో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. ఆరు నెలల క్రితం రాజేశ్వరికి శరత్ అనే యువకుడితో ఇన్స్టాగ్రామ్లో పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో కృష్ణను అడ్డు తొలగించుకోవాలని రాజేశ్వరి, శరత్ నిర్ణయించుకున్నారు. గురువారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన కృష్ణతో రాజేశ్వరి గొడవపడింది. అతను నిద్రలోకి జారుకున్నాక, ప్రియుడు శరత్కు ఫోన్ చేసి పిలిపించింది. ఇద్దరూ కలిసి కృష్ణ కాళ్లు, చేతులు కట్టేసి, ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేశారు. అనంతరం శరత్ అతని ఛాతీపై బలంగా కొట్టడంతో కృష్ణ మృతి చెందాడు. హత్య తర్వాత ఏమీ తెలియనట్లు నటించిన రాజేశ్వరి, శుక్రవారం ఉదయం తన భర్త పలకడం లేదంటూ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ మృతిపై అనుమానం వ్యక్తం చేసిన అతని తల్లి అంజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజేశ్వరిని విచారించగా అసలు నిజం ఒప్పుకుంది. ఆమె ఇచ్చిన సమాచారంతో ప్రియుడు శరత్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# బుట్టా ఫ్యామిలీ దివాలా..!

కర్నూలు, ఫిబ్రవరి 22, ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ అత్యంత సంపన్నురాలుగా పేరుగాంచిన మాజీ ఎంపీ బుట్టా రేణుక ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఆమె దంపతులు తీసుకున్న వందల కోట్ల రుణాలు బకాయిలుగా మారడంతో, వారు తాకట్టు పెట్టిన ఖరీదైన ఆస్తులను వేలం వేసేందుకు బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు రంగం సిద్ధం చేశాయి. ముఖ్యంగా ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ వేలం ప్రక్రియను చేపట్టింది.బుట్టా రేణుక, ఆమె భర్త బి.ఎస్.నీలకంఠ 2018లో తమ వ్యాపార అవసరాల కోసం ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ నుండి సుమారు రూ. 310 కోట్ల రుణాన్ని తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ వంటి తమ సంస్థల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించారు. 15 ఏళ్ల కాలపరిమితితో తీసుకున్న ఈ రుణానికి సంబంధించి ప్రారంభంలో కొన్ని వాయిదాలు చెల్లించినప్పటికీ, గత ఐదేళ్లుగా వారు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసినట్లు సమాచారం. వడ్డీతో కలిపి ఈ బకాయిలు ప్రస్తుతం రూ. 340 కోట్ల నుండి రూ. 360 కోట్ల వరకు చేరాయివాయిదాలు చెల్లించకపోవడంతో బకాయిల వసూలు కోసం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ హైదరాబాద్‌లోని అత్యంత విలువైన ప్రాంతాల్లో ఉన్న పలు ఆస్తులను వేలానికి పెట్టింది. హైదరాబాద్ కేపీహెచ్‌పీ కాలనీలో సర్వే నెంబర్ 1009లోని 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ఆ స్థలంలో మెరీడియన్ స్కూల్ కొనసాగుతుంది.

అయితే, మార్చి 24న ఈ స్థలాన్ని ఎల్ఐసీ వేలం వేయబోతోంది. మెరిడియన్ స్కూల్ ఉన్న ఆస్తి కనీసం విలువ రూ.65కోట్లుగా అధికారులు నిర్ణయించారు.బుట్టా రేణుక 2014 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కర్నూలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బుట్టా రేణుక తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ.. ఆమెకు టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించారు. 2024 ఎన్నికల్లోనూ ఆమెకు ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత ఆమె క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు.

బంజారాహిల్స్‌లోని సుమారు 5,000 గజాల ఖరీదైన స్థలం వేలానికి వచ్చింది. దీని రిజర్వు ధర సుమారు రూ. 145 కోట్లుగా నిర్ణయించారు. మాదాపూర్‌లోని 7,205 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్రముఖ బుట్టా కన్వెన్షన్ సెంటర్ కూడా వేలం జాబితాలో ఉంది. గతంలో కూడా వీటిని వేలం వేయాలని ప్రయత్నించినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల లేదా వేలం దారుల నుండి స్పందన లేకపోవడం వల్ల ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది.బుట్టా రేణుక కుటుంబం కేవలం రాజకీయాల్లోనే కాకుండా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటిగా పేరుగాంచిన బుట్టా గ్రూప్ ను నిర్వహిస్తోంది. ఈ గ్రూపు పలు రంగాల్లో విస్తరించింది. విద్యారంగం, ఆటోమొబైల్ రంగం, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇంకా పలు రంగాల్లో వీరికి పెద్దఎత్తున పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం

# ప్రతి 100 కిలోమీటర్ల పరిధిలో ట్రామా సెంటర్

విజయవాడ, ఫిబ్రవరి 22, సంకీర్ణ ప్రభుత్వానికి ప్రతి ప్రాణం విలువైనదేనని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీలో నొక్కిచెప్పారు. రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి అనేక చర్యలను ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. ముఖ్యంగా 50 పడకల కంటే తక్కువ వైద్య సౌకర్యాలు ఉన్న నియోజకవర్గాలలో ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందిస్తోందని అన్నారు.'మొదటి దశలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో 61 నియోజకవర్గాలలో మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం. అవసరమైన చోట, క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం.' అని సత్యకుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి దాదాపు 40 ప్రతిపాదనలు వచ్చాయని సభకు తెలియజేశారు. వీటిలో విజయవాడ శివార్లలోని గన్నవరం, నెల్లూరు జిల్లాలోని కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు ఉన్నాయి. మంగళగిరి, పిఠాపురంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయడానికి, చింతూరులోని 50 పడకల ఆసుపత్రిని 100 పడకల సౌకర్యంగా విస్తరించడానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టుగా వెల్లడించారు.2014-19లో టీడీపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం 81 ఆసుపత్రులలో పడకల సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినప్పటికీ, గత ప్రభుత్వం 2019-2024 మధ్య నిర్మాణ పనులను పూర్తి చేయలేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆళ్లగడ్డలోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో సహా పెండింగ్‌లో ఉన్న ఈ పనులను సంకీర్ణ ప్రభుత్వం ఇప్పుడు వేగవంతం చేసిందని ఆయన అన్నారు.నాబార్డ్ మద్దతుతో రూ.1,518.80 కోట్ల వ్యయంతో 188 ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సిలలో నిర్మాణ పనులు జరుగుతున్నాయని సత్యకుమార్ తెలిపారు. ఇందులో రూ.111 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని, 60 ఆసుపత్రి భవనాలు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 24 క్రిటికల్ కేర్ బ్లాక్ భవనాలు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వీటిలో 14 పూర్తి దశల్లో ఉన్నాయి. చిత్తూరు, అమలాపురం, అన్నమయ్య, పోలవరం జిల్లాల్లో అదనపు క్రిటికల్ కేర్ బ్లాక్‌ల కోసం రాష్ట్రం కేంద్ర అనుమతిని కోరింది. ప్రతి 100 కి.మీ. రహదారులకు ఒక ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఇటీవలి కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనను సత్యకుమార్ యాదవ్ ప్రస్తావిస్తూ, ప్రమాద సంబంధిత మరణాలను నివారించడానికి తగిన ప్రదేశాలలో ట్రామా సెంటర్‌లను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలోని రుద్రపాక గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం నిర్మాణం జరుగుతోందని మంత్రి తెలియజేశారు. రూ.1.94 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో, ఇప్పటివరకు రూ.54 లక్షల విలువైన పనులు పూర్తయ్యాయని అన్నారు.

# జెన్ జీ టీమ్ తయారు చేస్తున్న జనసేన

జనసేన పార్టీ
JANASENA PARTY

కాకినాడ, ఫిబ్రవరి 22, ఒక్క సీటుతో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి.. చట్టసభల్లోకి అడుగు పెట్టింది జనసేన. ఏకంగా 21 సీట్లతో కింగ్ మేకర్‌గా కూటమిలో కొనసాగుతోంది. అయితే ఈ ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం, పాలనపైనే ఫోకస్ పెట్టిన జనసేనాని..ఇప్పుడు పార్టీ పటిష్టత కోసం సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేశారు. గ్రౌండ్ లెవల్‌లో క్యాడర్ బలోపేతం కోసం ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికంటే మరింత బలపడి టీడీపీ, వైసీపీతో సమానంగా స్ట్రాంగ్ ఫోర్స్‌గా నిలబడాలన్నది పవన్ వ్యూహంగా కనిపిస్తోంది. ఇంతకాలం పార్టీ బలోపేతంపై పెద్దగా ఫోకస్ చేయని పవన్..ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి రాష్ట్ర స్థాయి దాకా జనసేనను పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారట. పవర్‌లో ఉన్నాం కాబట్టి.. పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట.పవన్ కోసం పనిచేస్తున్న లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. పార్టీకి అంతో ఇంతో క్యాడర్ ఉంది. కానీ సంస్థాగతంగా జనసేనకు బలమైన పునాదులు లేవు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు స్ట్రాంగ్‌గా లేని పరిస్థితి. పైగా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై.. వైసీపీ, టీడీపీ వెంట నడుస్తున్నట్లుగా జనసేనకు బ్యాక్ బోన్‌గా నిలుస్తున్న ఫిక్స్‌డ్ ఓటర్లు కూడా లేరు. ఇప్పటికే ఓటర్లుగా ఉన్న వారిలో మెజార్టీ ప్రజలు పార్టీల వారీగా విడిపోయిన పరిస్థితి. ఏ పార్టీకి సంబంధం లేని వారు పరిస్థితులను బట్టి..ఓసారి వైసీపీకి, మరోసారి టీడీపీకి మద్దతు తెలుపుతుంటారు. అయితే జనసేనకు కూడా వైసీపీ, టీడీపీ లాగా ఒక బలమైన వర్గాన్ని వెన్నుముకగా మార్చుకోవాలన్నది పవన్ ఆలోచన అంటున్నారు. జెన్ జీ సెంట్రిక్‌గా పాలిటిక్స్ చేస్తూ.. 20, 25 ఏళ్లలోపు వారిని జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యేలా చేయాలనేది పవన్ వ్యూహమంటున్నారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే పవన్ స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారట. పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, జెన్ జీ ఆలోచనలను అర్థం చేసుకోవాలని లీడర్లకు నొక్కి చెప్తున్నారట పవన్. కూటమితో సమన్వయం, యువత ఆకాంక్షలు, ప్రజలతో సన్నిహిత సంబంధాలతో జనసేన మరోసారి ప్రభంజనం సృష్టించేలా పవన్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారట. ప్రత్యేకంగా జెన్ జీ తరం సరికొత్తగా ఆలోచిస్తోందని..వారిని పార్టీకి దగ్గర చేయాలనేది సేనాని ఆలోచనగా చెబుతున్నారు.జెన్ జీ అన్నది ఇప్పుడు వరల్డ్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా ఉంది. పలు దేశాల్లో ప్రభుత్వాల తీరు నిరసిస్తూ తిరుగుబావుటా ఎగరవేస్తూ జెన్ జీ సత్తా చాటుతోంది. యువ కెరటాలై కన్నెర్ర చేస్తూ ప్రభుత్వాలకు వణకు పుట్టిస్తున్నారు. ఈ మధ్య దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు జెన్ జీ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నాయి. దేశంలోని జెన్ జీ నిర్మాణాత్మకమైనదని ఇటీవలే ప్రధాని మోదీ కూడా కామెంట్స్ చేశారు. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన జనరేషన్‌ను జెన్ జీగా పిలుస్తారు. సోషల్ మీడియా వేదికల ద్వారా రూపుదిద్దుకున్న మొదటి నిజమైన డిజిటల్ తరంగా చెబుతారు. అలాంటి జెన్ జీలను తమ వైపునకు తిప్పుకోవాలనేది జనసేన ప్రత్యేక కార్యాచరణగా ఉంది.ఏపీ రాజకీయాల్లో..అయితే టీడీపీ లేకపోతే వైసీపీ అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఏపీలో థర్డ్ ఫోర్స్‌గా జనసేన దూసుకుని రావడానికి ఇదే సరైన సమయమని..అందుకు యువతను ఆయుధంగా మల్చుకోవాలనేది పవన్ ప్లాన్‌గా చెబుతున్నారు. టీడీపీకి ఎప్పటి నుంచో బలమైన క్యాడర్ గ్రౌండ్ లెవల్ వరకు ఉంది. విపక్షంలో ఉన్న వైసీపీకి కూడా చెప్పుకోదగ్గ బలమే ఉంది. అయితే ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లలో ఉన్న స్తబ్ధతను తమ పార్టీ ఎదుగుదలకు అనువుగా మార్చుకోవాలని జనసేన చూస్తోందట. 2029 ఎన్నికల నాటికి ఏపీలో మూడో అతి పెద్ద పొలిటికల్ ఫోర్స్‌గా నిలబడాలనే ప్లాన్‌తో జెన్ జీకి ఆకర్షించేలా పావులు కదుపుతున్నారట. అంతకంటే ముందే లోకల్ బాడీ ఎన్నికల్లో తన సత్తాను చాటితే..వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట.స్థానిక సంస్థల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇచ్చి రోల్ మోడల్‌గా నిలవాలన్నది జనసేన ప్లాన్ అంటున్నారు. 20, 25 ఏళ్లలోపు యువకులను తమ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షిస్తే..తమకు సాలిడ్ ఓట్ బ్యాంకు ఉండటమే కాదు..పార్టీకి బలమైన పునాదులు పడుతాయని భావిస్తున్నారట. భవిష్యత్ అంతా యువతే కాబట్టి..పైగా జెన్ జీ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసేలా..జెన్ జీల సెంట్రిక్‌గా ఫ్యూచర్ ప్లాన్లు తయారు చేస్తున్నారట. ఓవైపు వైసీపీ వీక్ అయిన చోట తాము ఆల్టర్నేట్‌గా బలపడాలనే స్కెచ్‌తో పాటు..మిగతా పార్టీలతో సమానంగా తమకు డెడికేటెడ్ ఓటు బ్యాంకును తయారు చేసుకునే స్కెచ్ వేస్తున్నారట. జనసేన ప్రజల కోసం పనిచేస్తుందని..ఆ పార్టీలోకి వెళ్తేనే రాజకీయ అవకాశాలు దక్కుతాయని యువతకు నమ్మకం కలిగించేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. జెన్ జీస్‌ను అట్రాక్ట్ చేసేలా పవన్ వేస్తున్న వ్యూహాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# రాజ్యసభ ఎన్నికల బరిలో బీఆర్ఎస్
# పార్టీ మారిన ఎమ్మెల్యేలే టార్గెటా ?

హైదరాబాద్ తెలంగాణలో వచ్చే ఏప్రిల్ 9వ తేదీతో ఇద్దరు రాజ్య సభ సభ్యుల టర్మ్ ముగుస్తుంది. బిఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కె.ఆర్.సురేష్ రెడ్డి, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింగ్వీల పదవీకాలం ముగుస్తోంఇ. దీంతో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేసింది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందా లేదా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది.ఇక సంఖ్యా బలం ప్రకారం రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశం ఉంది.ఒక వేళ పోటీ చేయాలని అనుకుంటే గులాబీ పార్టీ వ్యూహం ఎలా ఉంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.

ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలం ప్రకారం ఒక్కో రాజ్యసభ సీటుకు 41 మంది ఎమ్మెల్యేల ఓట్లు కావాలి. అయితే బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు ఓటింగ్ కు దూరంగా ఉంటే ఒక్కో రాజ్యసభ సీటుకు 38 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం అనే ఈక్వేషన్స్ తెరపైకి వచాయు.ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 66 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సీపీఐ ఎమ్మెల్యే ఒకరు,ఎంఐఎంకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు మద్దతు తెలిపితే హస్తం పార్టీ బలం 74 కు చేరుతుంది.దీంతో నేరుగా రెండు రాజ్యసభ స్థానాలను గెలుచుకోవాలంటే ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడాలి. లేకపోతే రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి ఉంటుంది. ఒక వేళ రాజ్యసభ ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అభ్యర్థులకు సెకండ్ ప్రయారిటీ ఓటు వేస్తారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది.

బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలను గెలిచింది.ఇద్దరు ఎమ్మెల్యేలు మరణించారు. ఉప ఎన్నికల్లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది.ఆ తర్వాత పది మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్ఎస్ బలం 27 కు చేరింది ఇక పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు పది మంది ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ సుప్రీంకోర్టులో అనర్హత పిటీషన్ వేసింది.స్పీకర్ విచారణ చేపట్టి ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లిన్ చిట్ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టే విధంగా రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని పోటీలో పెట్టే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది.రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని బరిలోకి దింపితే పార్టీ తరపున విప్ జారీ చేయాల్సి ఉంటుంది.కానీ ఒకవేళ విప్ ను ధిక్కరించినా ఆ ఎమ్మెల్యేపై వేటు పడే అవకాశం లేదు. కానీ పార్టీ తరపున రాజ్యసభ ఎన్నికల పోలింగ్ ఏజెంట్ కు చూపించి ఎమ్మెల్యేలు తమ ఓటు వేయాల్సి ఉంటుంది.దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎవరికి ఓటు వేశారో గులాబీ పార్టీ తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఎమ్మెల్యేలపై వేటు వేయాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఈ అంశాన్ని న్యాయస్థానాల్లో వాడుకోవచ్చని గులాబీ పార్టీ భావిస్తోంది. ఇక విప్ జారీ చేస్తారు. కాబట్టి పార్టీమారినఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొనాల్సి ఉంటుంది. మొత్తానికి రాజ్యసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ తరపున అభ్యర్థిని కేసీఆర్ పోటీలో ఉంచుతారా లేదా అనేది చూడాలి.

# మార్చి 1 నుంచి రైల్ వన్ యాప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23, (న్యూస్ పల్స్) రైల్వే శాఖ అందించే అన్ని సేవలను ఒకే చోట అందించేందుకు 'రైల్‌వన్ యాప్'ను సిద్ధం చేసింది. మార్చి 1వ తేదీ నుంచి ఈ యాప్ ప్రయాణికులను అందుబాటులోకి రానుంది. ప్రయాణీకులు ఇకపై రైల్‌వన్ యాప్‌ను వినియోగించుకోవాలని రైల్వే శాఖ సూచిస్తోంది.ఈ కొత్త యాప్ ద్వారా టికెట్ రిజర్వేషన్, అన్ రిజర్వ్‌డ్ , ప్లాట్‌ఫాం టికెట్ల కొనుగోలు, పీఎన్‌ఆర్ ఎంక్వయిరీ, జర్నీ ప్లానింగ్, రైల్వే స్టేషన్లలో బోగీల పొజిషన్, రైలు ప్రయాణ స్థితి, రైలు సహాయ సేవలు, ప్రయాణ సమయంలో మీల్స్ బుకింగ్ వంటి పలు సేవలను ఒకే వేదిక ద్వారా పొందే వీలు ఉంటుంది. గతంలో పలు సేవలకు వేర్వేరు యాప్‌లు ఉండేవి. కానీ ప్రయాణికులకు ఒకే చోట ఈ సేవలన్నీ అందించాలనే ఉద్దేశ్యంతో? రైల్ వన్ యాప్ ను సిద్ధం చేసింది.అండ్రాయిడ్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాపిల్ ఫోన్ యూజర్లు జీజూజూబ.జీజూజూశ్రీవ.ఇనీఏ/తిని/ నుంచి రైల్ వన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. రైల్ వన్‌లో ఒకే లాగిన్, ఒకే పాస్‌వర్డ్‌తో అన్ని సేవలను సులభంగా పొందే వీలుంటుంది. ఈ యాప్‌కు రైల్వే ఈ-వ్యాలెట్‌ను కూడా జోడిస్తారు. 'సూపర్ యాప్'గా ఇది రైలు ప్రయాణికులకు మెరుగైన సేవలను అందిస్తుందని రైల్వేశాఖ చెబుతోంది.ప్రయాణంలో ఏదైనా సమస్య వస్తే రైల్‌మాడద్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేసే సదుపాయం కూడా ఈ రైల్ వన్ యాప్ ఉంటుంది. ఇప్పటికే జుూ యాప్‌లో కొత్త రిజిస్ట్రేషన్లు, సీజన్ టిక్కెట్ల పునరుద్ధరణను నిలిపివేశారు. ప్రయాణీకులు తమ పాత జుూ లేదా ఎఖీఉఅ లాగిన్ వివరాలతోనే రైల్‌వన్ యాప్‌లోకి సులభంగా సైన్-ఇన్ అవ్వొచ్చని అధికారులు సూచిస్తున్నారు.ఈ యాప్ ద్వారా సెకండ్ల వ్యవధిలోనే అన్ రిజర్వుడ్ టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చని రైల్వే అధికారులు చెబుతున్నారు. ఈ యాప్ ద్వారా అన్ రిజర్వ్ డ్ టికెట్లు బుకింగ్ చేసుకుంటే 3 శాతం డిస్కౌంట్ కూడా పొందొచ్చని వివరిస్తున్నారు.యూటీఎస్ యాప్ సేవలను నిలిపివేస్తున్న నేపథ్యంలో అందులోని ఆర్-వ్యాలెట్ లోని బ్యాలెన్స్ గురించి ప్రయాణీకులు ఆందోళన చెందొద్దని రైల్వే అధికారులు స్పష్టం చేస్తున్నారు. రైల్‌వన్ యాప్‌లోకి మారినప్పుడు పాత బ్యాలెన్స్ ఆటోమేటిక్‌గా ఇందులో జమవుతుందని పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్ కు శాపంగా మారుతున్న మజ్లీస్

హైదరాబాద్, ఫిబ్రవరి 23, తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ జోష్ మీదుంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్వయంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారు. అంతేకాదు తెలంగాణ ముఖ్యనేతలందరినీ ఢిల్లీకి పిలుపించుకుంది హైకమాండ్. రాష్ట్ర మంత్రులందరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యనేతలతో రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందిస్తూనే.. కొన్ని హెచ్చరికలు జారీ చేశారట. ముఖ్యంగా పొలిటికల్‌గా వేసే అడుగుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారట. మరీ ముఖ్యంగా ఎంఐఎం విషయంలో కేర్ ఫుల్‌గా ఉండాలని చెప్పారట. ఆల్ ఆఫ్ సడెన్‌గా రాహుల్ గాంధీ ఈ కామెంట్స్ చేసే సరికి తెలంగాణ రాష్ట్ర నేతల నోట మాట రాలేదట. ఈ సందర్భంగా ఒకరిద్దరు మంత్రులు కలుగజేసుకొని..సర్..స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి వస్తుందని వివరించబోయారట. వెంటనే పార్టీ ఏఐసీసీ చీఫ్ ఖర్గే కలుగజేసుకొని.. మేము చెప్పేది అర్థం చేసుకోండి..అయినా ఈ విషయంపై తర్వాత మరోసారి వివరంగా చర్చిద్దామంటూ విషయాన్ని అంతటితో క్లోజ్ చేశారట.ఎంఐఎం విషయంలో రాహుల్ పర్టిక్యులర్‌గా మాట్లాడే సరికి తెలంగాణ నేతలు ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారట. తెలంగాణలో చాలా చోట్ల దాదాపు 30 నుంచి 40 నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్లు డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నారు. దీంతో ముస్లిం వర్గాన్ని పోలరైజ్ చేయగలిగిన ఎంఐఎంతో ఫ్రెండ్లీగా ఉంటే.. పొలిటికల్‌గా కలిసి వస్తుందనేది తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆలోచనగా ఉంది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాస్త కలిసొచ్చిందని భావిస్తున్నారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి మేయర్ పీఠాన్ని దక్కించుకున్నారు.గద్వాల్ మున్సిపాలిటీతో మరికొన్ని చోట్ల ఎంఐఎం మద్దతు తీసుకొని మున్సిపాలిటీలను హస్త గతం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. ఇదే దోస్తీ మునుముందు కూడా కంటిన్యూ చేస్తే..రాజకీయంగా మరింత లాభం ఉంటుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కానీ రాహుల్ గాంధీ ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎంఐఎం మొన్నటి వరకు తెలంగాణ వరకు మాత్రమే పరిమితమైన పార్టీ. ఇప్పుడు దేశంలో ఇతర రాష్ట్రాల్లో కూడా పోటీకి నిలుస్తోంది. ఎంఐఎం పోటీ చేస్తుండటంతో ముస్లిం ఓటు బ్యాంకు చీలిపోతుంది. ముస్లిం ఓటర్లు చాలా చోట్లా ఎంఐఎం పక్షాన నిలుస్తున్నారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ముస్లింలు కాంగ్రెస్‌కు సానుకూలంగా ఉంటూ..ఎన్నికల్లో మద్దతుగా నిలుస్తున్నారు. అలాంటి ముస్లిం ఓటు బ్యాంక్..ఈ మధ్య ఎంఐఎం పోటీలో నిలుస్తుండటంతో వారంతా కాంగ్రెస్ నుంచి దూరమవుతున్నారు.మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీతో కాంగ్రెస్‌కు పొలిటికల్‌గా భారీ నష్టం జరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఎంఐఎం పోటీ బరిలో ఉన్నచోట్ల మెజారిటీ హిందువులు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారట. దీంతో ఎంత బలంగా పోరాడినా కాంగ్రెస్‌కు పాజిటివ్ రిజల్ట్స్ రావడం లేదంటున్నారు. ఎంఐఎం.. ఓట్లు చీలుస్తుండటంతో బీజేపీకి మేలు జరుగుతుందని..అందుకే ఎంఐఎం విషయంలో సాఫ్ట్ కార్నర్ వద్దని చెబుతున్నారట రాహుల్.తెలంగాణలో కూడా ఎంఐఎం మొన్నటి వరకు ఓల్డ్ సిటీకి మాత్రమే పరిమితమై ఉండేది. కానీ ఈ మధ్య ముస్లిం డామినేషన్ ఉన్న ప్రాంతాల్లో కూడా బరిలో నిలుస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో చాలా చోట్ల ఎంఐఎం పోటీ చేసింది. ఎంఐఎం ఎక్కడ ఎక్కువ పోటీ చేస్తుంటే..అక్కడ బీజేపీ అంత బలంగా నిలదొక్కుకుంటుంది. నిజామాబాద్‌లో మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ, ఎంఐఎం మధ్య పోటీ ఏర్పడింది. మొదటి ఒకటి, రెండు స్థానాల్లో ఈ రెండు పార్టీలే నిలిచాయి. ఎంఐఎం ఆఖరికి మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరిస్తుండటంతో రాహుల్ గాంధీ ఆందోళన చెందుతున్నారట. ఆఖరికి గద్వాల్ లాంటి చోట్ల ఆ పార్టీ ఖాతా తెరవగలిగింది.ఇలాంటి పరిణామాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని రాహుల్ గాంధీ సూచించారట. ఎంఐఎం ఇలాగే ముందుకు వెళ్తే..తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని హెచ్చరించారట. రాహుల్ గాంధీనే స్వయంగా ఎంఐఎం విషయంలో అలర్ట్‌గా ఉండాలని చెప్పడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం విషయంలో మునుముందు ఎలాంటి పాత్ర పోషించాలనే దానిపై ముఖ్యనేతలు తర్జనభర్జన పడుతున్నారట. రాహుల్ మాటతో భవిష్యత్‌లో ఎంఐఎంతో ఫ్రెండ్షిప్‌ను వదులుకుంటారా..? లేక పొలిటికల్‌గా తప్పని పరిస్థితిలో కలిసి నడుస్తారా అనేది చూడాలి.

## 22 ఏ కింద వున్న ప్రాంతాలను తొలగించాలి

తిరుపతి నగరంలోని పలు ప్రాంతాలు 22ఏ కింద ఉన్నాయని వాటిని 22 ఏ నుంచి తొలగించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం ఉదయం అసెంబ్లీ లో మాట్లాడారు. సుమారు 15వేల ఇళ్లు 22ఏ కింద ఉండటంతో వాటి యజమానులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే తిరుపతిలో 22 ఏ కింద ఉన్న ఇళ్లకు విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ..

# టెక్నాలజీనా... సంప్రదాయమా...

హైదరాబాద్, ఫిబ్రవరి 23, ఆధునిక భారతదేశంలో టెక్నాలజీ, కెరీర్‌లో మహిళలు ముందంజలో ఉన్నారు. టెక్నాలజీ పరంగా అప్‌డేట్ అవుతున్నారు. అయితే అత్తను ఆదరించడంతో, అదే అత్త హోదాను అనుభవించడంతో వెనుకబడుతున్నారు. తాము కోడలిగా ఎంజాయ్ చేస్తున్నారు. తమ కోడల్ ఎంజాయ్ చేస్తే మాత్రం సంప్రదాయాలు అని ఆంక్షలు పెడుతున్నారు. గురుగ్రామ్‌కు చెందిన మ్యాట్రిమోనియల్ యాప్ సీఈఓ జస్వీర్ సింగ్ షేర్ చేసిన పోస్ట్ ఈ సమస్యను స్పష్టం చేసింది.జస్వీర్ సింగ్ తన సోషల్ మీడియాలో ఢిల్లీ చండీగఢ్‌కు చెందిన ఒక తల్లి ప్రొఫైల్‌ను పోస్ట్ చేశారు. ఆమె కొడుకు సంవత్సరానికి రూ.75 లక్షలు సంపాదిస్తున్నాడు. అయినా కోడలు పెళ్లి తర్వాత ఉద్యోగం వదులుకోవాలని కట్టుబాటు విధించింది.మంచి యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉన్నా, అందమైన ఫిగర్, మంచి కుటుంబ నేపథ్యం ఉన్న అమ్మాయి. ఆమె కెరీర్‌కు కాకుండా ఇల్లు, కుటుంబ బాధ్యతలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ డిమాండ్‌లు ఆధునిక కుటుంబాల స్వభావాన్ని ప్రశ్నిస్తున్నాయి.జస్వీర్ సింగ్ ఈ ఆలోచనను 1950ల మనస్తత్వంతో సమానం చేశారు. చదువు, అందం, కానీ విధేయత కోరుకునే మనస్తత్వం యువకుల్లో పెద్దలు నాటుతున్నారని ఆరోపించారు. ఆధునికత చెప్పుకుని సమానత్వం అంటే ఏమిటో తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ప్రొఫైల్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. మహిళలు చదువుకుని స్వతంత్రంగా ఉంటే వివాహ మార్కెట్‌లో 'హోమ్లీ' గుణాలు మాత్రమే కోరుకుంటున్నారా అనే ప్రశ్నలు లేవనెత్తాయి. పెద్దల ఆలోచనలు మారకపోతే యువతలో మార్పు రాదని నెటిజన్లు అభిప్రాయపడ్డారు.కెరీర్, విద్యలో అభివకృద్ధి ఉన్నా వివాహాల్లో మహిళలను ఇంటి పరిమితుల్లో ఉంచాలనే ఆశయాలు సమాజాన్ని వెనక్కి నెట్టుతున్నాయి. భార్యాభర్తల మధ్య సమాన భాగస్వామ్యత ఏర్పడాలంటే మనస్తత్వ మార్పు తప్పనిసరి.

# చిత్రహింసలు పెడుతున్నాడు
# బీఆర్ఎస్ కౌన్సిలర్ భార్య ఆరోపణ

తాండూరు వికారాబాద్ జిల్లా తాండూర్ ఒకవైపు రాజకీయాల్లో కీలక పదవిలో ఉంటూ, మరోవైపు ఇంట్లో భార్యను చిత్రహింసలకు గురిచేస్తున్న 7వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షాద్ అసలు రూపం బయటపడింది. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆయన భార్య అతీయ మీడియా సాక్షిగా కన్నీటి పర్యంతమయ్యారు. తనకు, తన సోదరులకు తన భర్త ఇర్షాద్ నుంచి ప్రాణహాని ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లయిన మూడు నెలల నుంచే ఇర్షాద్ తనను వేధించడం మొదలుపెట్టారని ఆమె పేర్కొన్నారు. ఏ చిన్న కారణం దొరికినా క్రూరంగా కొట్టేవాడని, పశువుకన్నా హీనంగా చూసేవాడని వాపోయారు. నన్ను చిత్రహింసలకు గురిచేస్తూ నరకం చూపించాడు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇంత నీచంగా ప్రవర్తిస్తారని అనుకోలేదు అని ఆమె ఆరోపించారు.ఇర్షాద్ ఒక యువతితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, మరో యువతీతో రహస్యంగా రెండో వివాహం కూడా చేసుకున్నాడని అతీయ సంచలన విషయాన్ని బయటపెట్టారు. ఈ రెండో పెళ్లి విషయం బయటకు తెలిస్తే చంపేస్తానని తనను కత్తితో బెదిరించాడని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రోజు కూడా తనపై దాడి చేసి భయపెట్టాడని, ప్రాణభయంతోనే తన సోదరులకు సమాచారం అందించానని వివరించారు. తప్పు తన దగ్గర పెట్టుకుని ఇర్షాద్ కావాలనే రాజకీయం అంటూ తప్పుదోవ పట్టిస్తున్నాడు. తన అక్రమ సంబంధాలను ప్రశ్నించినందుకే నాపై కక్ష గట్టాడని, గతంలో కూడా నా సోదరులను చంపేస్తానని, తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించాడు అని అతీయ తెలిపారు.ప్రస్తుతం ఈ ఉదంతం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. ఒక ప్రజాప్రతినిధి తన భార్యపైనే ఇలాంటి దాడులకు పాల్పడటంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు...

## ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేసారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని విద్యాశాఖ స్పష్టం చేసింది. మార్చి 24వ తేదీ వరకు నిరంతరాయంగా ఇంటర్ పరీక్షల షెడ్యూల్ కొనసాగునుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 31 పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి మరియు రెండో ఏడాది కలిపి మొత్తం 17,327 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు.

# అటా..ఇటా..?

# కారా?హస్తమా.. ?

# సందిగ్దంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం

సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి పేరుతో ఉన్న క్రషర్ల వద్ద తనిఖీలు చేయడం, ఈడీ దాడులు జరగడం, ఆ పై మధుసూదన్ రెడ్డి అరెస్టు, రూ. 300 కోట్ల మేర క్రషింగ్ లో అక్రమ మైనింగ్ జరిగిందని అధికారులు గుర్తించడం ఈ వరుస వివాదాలతో మహిపాల్ రెడ్డి అప్పట్లో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తన సోదరుడు మధుసూదన్ రెడ్డిమనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకున్న సందర్భం కూడా లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఏనాడూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవని కనీసం ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ వచ్చినా వెళ్లకుండా నిమ్మకుండిపోయారు. ఇదే క్రమంలో పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినా ఏనాడు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులను దూరం పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని పెట్టకుండా మాజీ సీఎం కేసీఆర్ ఫోటోని ఎందుకు పెట్టారని ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని ఏర్పాటు చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ ప్రారంభమైంది. మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కేసు వేయడంతో ఎక్కడ అనర్హుడిగా తన సభ్యత్వం రద్దు అవుతుందోనని భయంతో తిరిగి బి ఆర్ ఎస్ లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేసి గలాటా సృష్టించిన కాంగ్రెస్ నాయకుల తీరుకు స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఎం ఫోటో పెట్టుకోవడం తన ఇష్టమని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన ఫోటో ఉంటే తప్పేమిటని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుమ్మడిదల మండలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు ఇవ్వాలని కోరగా తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని చెప్పింది ఎవరని అదొక పార్టీనా మీరు ఒక నాయకులేనా అంటూ దూషించడం పై కాంగ్రెస్ నాయకులు ఖంగు తిన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఘటనలతో మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని విశ్వసనీయ సమాచారం. అప్పట్లో జరిగిన అసెంబ్లీలో మాజీ సీఎం కేసీఆర్ ను పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కలవడంతో తిరిగి గులాబీ గూటికి చేరతారా అని ప్రచారం జోరుగా సాగింది.

ఇక బీఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసిఆర్ సమక్షంలో చేరాలని నిర్ణయించుకున్నప్పటికీ అది కూడా వాయిదా పడింది. కాంగ్రెస్ పార్టీతో అంటి ముట్టనట్టు ఉంటున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కాకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు సమావేశంలో సూచించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఇక బీఆర్ ఎస్ ను విడిచి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోమని కేటీఆర్, హరీష్ రావులు స్పష్టం చేశారు. మరి కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ లు వద్దంటే గూడెం మహిపాల్ రెడ్డి భవిద్యత్తు ఏమిటనేది ప్రశ్నార్ధకంగా మారింది. .

## రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలు.. నలుగురి మృతి

రాజమండ్రి రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రిలో చేరిన వారిలోనలుగురు మృతి చెందారు. పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ రెండ్రోజుల వ్యవధిలో వీరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. కిడ్నీ సమస్యలతో మరికొంత మంది బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు పాలు, నీరు నమూనాలను పరీక్షలకు పంపించారు.

## వాగులో బోల్తా పడిన ఆర్టీసీ బస్సు

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం షాంపూర్ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు అదుపుతప్పి వాగులో పడిపోయింది. ఘటనలో పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## పుష్కరిణిలో వ్యక్తి హత్య.. పోలీసుల ప్రకటన

చేవెళ్ల పుష్కరిణిలో ఈనెల 20న హత్యకు గురైన వ్యక్తి మృతదేహం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని తమిళనాడుకు చెందిన కరుణాకర్ పోలీసులు గుర్తించగా.. అతడి కుటుంబ సభ్యులు తమిళనాడులో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, మృతుడి సోదరుడు ఎక్స్ సర్వీస్మెన్ హైదరాబాద్ లో ఉంటున్నట్లు సమాచారం. అయితే వారి వివరాలు లేకపోవడంతో మృతుడి బంధువులు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లాలని పోలీసులు ప్రకటనలో కోరారు.

## తిరుమలలో భక్తురాలికి పాము కాటు..

తిరుమల శ్రీవారి దర్శనం క్యూలైన్లో భక్తురాలు పాముకాటుకు గురయింది. భాదితురాలు తెలంగాణకు చెందిన మౌనికగా గుర్తించారు.

వివరాల్లోకి వెళ్తే, తెలంగాణలోని భూపాలపల్లి జిల్లాకు చెందిన మౌనిక (27) అనే భక్తురాలు సోమవారం తెల్లవారుజామున రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్లో వేచి ఉన్నారు. ఆ సమయంలో ఆమెను పాము కాటేసింది. అప్రమత్తమైన టీటీడీ సిబ్బంది ఆమెను హుటాహుటిన తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు.

ప్రస్తుతం మౌనిక ఆరోగ్యం నిలకడగా ఉందని, ఐసీయూలో ఉంచి పర్యవేక్షిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారాన్ని ఆమె కుటుంబసభ్యులకు అందించినట్లు టీటీడీ అధికారులు పేర్కొన్నారు. ఈ సంఘటనతో టీటీడీ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. భక్తులు వేచి ఉండే క్యూలైన్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు భక్తులకు హామీ ఇచ్చారు.

## సభకు రావడం అనేది సభ్యులుగా వారి బాధ్యత

అమరావతి శాసన మండలి చైర్మన్ ఛాంబర్ ముందు వైసీపీ సభ్యుల ధర్నా అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి నారా లోకేష్ చిట్ చాట్ చేసారు. లోకేష్ మాట్లాడుతూ లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను, దేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతాం. అసెంబ్లీకి రావాలని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు. సభకు రావడం అనేది సభ్యులుగా వారి బాధ్యత అని అన్నారు.

దేవుడిని కూడా వైసీపీ రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరం. దేవుడి ఫోటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమని అన్నారు.

# శ్రీ శైలానికి పోటెత్తిన భక్తులు



శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. స్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా సోమవారం ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చనలు అధికారులు నిలిపివేసారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాల క్యూలైన్ల ద్వారా భారీగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఆన్లైన్ లో విఐపి బ్రేక్ దర్శనం టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు 2 విడతలుగా స్పర్శ దర్శనానికి అనుమతి ఇస్తున్నారు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 3 గంటల సమయం పడుతుంది

# పోలీసుల అదుపులో ఐపిఎస్ సునీల్ నాయక్



గుంటూరు మాజీ సి ఐ డి, డీ ఐ జీ సునీల్ నాయక్ ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీహార్ లో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నగరం పాలెం పోలీస్ స్టేషన్ లో సునీల్ నాయక్ పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. అప్పటిఎంపీ, ఇప్పుడు ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు టార్చర్ కేసులో కేసు నమోదు అయింది. సునీల్ నాయక్ బీహార్ క్యాడర్ కి చెందిన ఐపీఎస్ అధికారి.

# రాజమండ్రి లో కల్తిపాలు ఘటన

# తీవ్రగ్భ్భాంతి వ్యక్తం చేసిన వైఎస్ జగన్



తాడేపల్లి. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఇప్పటికే నలుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్రగ్భ్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆహార భద్రతపై నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడిందని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందేలా చూడాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఈ ఘటనపై తక్షణమే దృష్టి సారించి, బాధితులకు సమగ్ర వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిపుణుల బృందాలను నియమించాలని వైయస్ జగన్ సూచించారు.

# కుమ్మెర జాతర ఘటనపై బీఆర్ఎస్ స్పందన

# డీజీపీని కలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో దైవదర్శనానికి వెళ్లిన రెండేళ్ల చిన్నారి అనుమానాస్పద మృతి ఘటనపై రాష్ట్ర డిజిపిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కలిసారు.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో బీసీ కుటుంబానికి చెందిన మహిళపై దాడి, 2నెలల పసికందు మరణం పై డిజిపికి పిర్యాదు చేశాం. సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారాలు,మనబంగాలు జరుగుతున్న దుర్భాగ్య స్థితి కాంగ్రెస్ పాలనలో కొనసాగుతుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక తెలంగాణలో పోలీసులు నిమిషాలలో కేసు ఛేదించే వారు. ఇప్పుడు పట్టపగలు అత్యాచారాలు జరుగుతున్న పట్టించుకోని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఒక నిరుపేద మహిళపై దాడి చేసి,ప్రైవేట్ పర్ట్స్ పై చేతులు వేస్తూ దాడి చేశారు. ఒక జాతరలో దైవ దర్శనానికి వస్తే.. తక్కువ కులం అని మహిళపై దాడి చేసి కాంగ్రెస్ రౌడీలు చిన్న పసికందును తన్ని చంపారని అన్నారు.

బాధితులు పిర్యాదు చేసిన కూడా పట్టించుకోకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారు. కొంత మంది పోలీసులు అవినీతికి పాల్పడుతున్నారు. అధికార పార్టీ మెప్పు కోసం పనిచేస్తున్నారు. బాధిత మహిళకు కోటి రూపాయల ఆర్థిక సాయం,ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బాధితులపై అత్యాచారాం కేసు కింద కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు.

బాధితులకు న్యాయం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతాం. ఈ కేసుపై నిర్లక్ష్యం వహించిన పోలీసులను సస్పెండ్ చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కులం పనిచేసి సంతోషం గా జీవించాలని కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు.

# పాముకాటు ఘటన అబద్ధం

తిరుమలలో " దర్శన క్యూలైన్ లో మహిళా భక్తురాలికి పాము కాటు" అని వివిధ ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా వాస్తవ దూరమని టీటీడీ తెలియజేస్తోంది.తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన శరత్ బాబు, మౌనిక అనే దంపతులు ఆదివారం రాత్రి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు.

ఈ నేపథ్యంలో ట్యాక్సీలో మ్యూజియం సమీపాన ఉన్న ఆర్.బి.సెంటర్ పార్కింగ్ ఏరియాకు చేరుకోగానే మౌనిక తన పాదాలకు పసుపు రాసుకునేందుకు చీకటిలో పక్కనే ఉన్న స్థలంలోకి వెళ్లింది. ఈ క్రమంలో కాలుపై స్పర్శ తగలడంతో భయబ్రాంతులకు లోనైంది. తన భర్త శరత్ ఆ ప్రాంతాన్ని పరిశీలించగా చిన్న పాము కనిపించింది.

వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం అందించడంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించే ఎలాంటి పాము కాటు లేదని నిర్ధారించారు. అయినప్పటికీ మహిళా భక్తురాలి ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి పంపించడం జరిగింది. అక్కడ కూడా వైద్యులు పరీక్షలు నిర్వహించి ఎలాంటి సమస్య లేదని నిర్ధారించారు.

ఆ పాము కూడా విషపూరితం కాదని విచారణలో తేలింది. సదరు భక్తులు టీటీడీ సిబ్బంది సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు ఉదయం వారు క్షేమంగా శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది.

భక్తులు తమ భద్రత దృష్ట్యా టీటీడీ నిర్దేశించిన ప్రాంతాల నుండి మాత్రమే క్యూలైన్లలోకి వెళ్లాలి గానీ, తిరుమల పరిసరాల్లోని నిషేధిత అటవీ ప్రాంతాల్లో సంచరించకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# తుక్కు అంటుకుని అగ్ని ప్రమాదం

సంగారెడ్డి ఇస్నాపూర్ లో బహిరంగ ప్రదేశంలో రాత్రి తుక్కు అంటుకొని పెద్ద ఎత్తున మంటలు అంటుకొని అగ్నిప్రమాదం చోటుచేసుకుంది బహిరంగ ప్రదేశంలో వేసి ఉంచిన ప్లాస్టిక్ తుక్కు రాత్రి సమయంలో అంటుకుని మంటలు చెలరేగాయి. రాత్రి సమయం కావడంతో సకాలంలో ఎవరు చూడకపోవడంతో మంటలు దావానంలా వ్యాపించి పెద్ద ఎత్తున తగలబడి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారంతో అగ్రమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను చాలా సేపు తర్వాత అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదని అగ్ని మాపక శాఖ అధికారులు తెలిపారు.

## జీపీఆర్ వెంచర్ లో భారీ మోసం ,ప్లాట్ ఓనర్ల ఆవేదన

పటాన్ చెరు రుద్రారం జీపీఆర్ వెంచర్లో భారీ భూ మోసం జరుగుతోందని ఆరోపిస్తూ ప్లాట్ ఓనర్లు కీలక సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్ లక్ష్మి నరసింహారెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో బాధితులు తమ ఆవేదనను వెల్లడించారు.ప్లాట్ చేసిన భూమికి అక్రమంగా పట్టేదార్ పాస్బుక్లు జారీ చేయడం, అదే భూమిని మళ్లీ విక్రయించడం వంటి మోసపూరిత లావాదేవీలు జరిగాయని వారు ఆరోపించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో సంగారెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వోలకు ఇప్పటికే ప్రాతినిధ్యాలు సమర్పించినట్లు తెలిపారు.జిల్లా కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల్లో బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్లాట్ ఓనర్లు డిమాండ్ చేశారు.

## శ్రీశైలంలోని వీఐపీ కాటేజీలో అగ్నిప్రమాదం..

## భక్తులకు తప్పిన ప్రమాదం..!

నంద్యాల అర్ధరాత్రి శ్రీశైలం ఆలయంలోని అబ్బూరు వీఐపీ కాటేజీలో మంటలు చెలరేగాయి. వీఐపీ కాటేజీ మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఏసీ పేలి మంటలు చెలరేగడంతో భక్తులు బయటకు పరుగులు తీసారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసారు.

## ఎంపి రఘునంధన్ రావుకు పాడే కట్టిన ముదిరాజులు

సంగారెడ్డి  జిన్నారం మండలం జిన్నారం చౌరస్తా వద్ద మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాడేకట్టి  రఘునందన్ రావు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ శవయాత్రతీసి పాడేను ముదిరాజులు కాల్చారు.బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చేర్మెన్ ఎన్నికల్లో ఎక్స్ ఆఫీషియా ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై ముదిరాజులు  ఫైర్ అవుతున్నారు.కాంగ్రెస్ పార్టీనుండి బరిలో ఉన్న ఒక ముదిరాజ్ బిడ్డ నీలంమధు సతీమణి నీలం కవితను ఇస్నాపూర్ మున్సిపల్ చేర్మెన్ అవ్వనివ్వకుండా అడ్డుపడ్డ అగ్రకులానికి చెందిన ఎంపీ రఘునందన్ రావు ఎక్స్ ఆఫీషియా ఓటువేసి నీలంకవిత ను ఓడించడంతో ముదిరాజ్ సంఘం నాయకులు రఘునందన్ రావుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## తాండూర్ పోలీస్ స్టేషన్ వద్దకు.
## స్టేషన్లో షూరిటీలు ఇవ్వడానికి  ర్యాలీగా వచ్చిన రోహిత్ రెడ్డి

తాండూరు  వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జరిగిన గొడవలో నమోదైన కేసులో భాగంగా హైకోర్టు నుండి బెయిల్ పొందిన తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తో పాటు మరో ఏడుగురు తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్లో హైకోర్టు బెయిల్ కు సంబంధించి షూరిటీలు ఇవ్వడానికి ర్యాలీగా వచ్చిన టిఆర్ఎస్ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు బిఆర్ ఎస్ మధ్య హల్చల్  వాతావరం నెలకొంది. అనుమతి ఉన్న వ్యక్తులకే పోలీసులు లోపలికి అనుమతించడంతో న్యాయవాది తో, పైలెట్, పాటు ఏడుగురు పట్టణ సిఐ ముందు షూరిటీలు సమర్పించారు

## కేంద్రంలో బి సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలిచట్టసభల్లో బీసీ బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. బీసీల భవితను మార్చే జాతీయ ఉద్యమాన్ని నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా బీసీ వర్గాల న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఓబీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా  జాతీయ బీసీ దళ్‌కు రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడిగా నియమితులైన  సామాజికవేత్త  డి.వి.వి. సత్యనారాయణకు నియామక పత్రాన్ని అందజేశారు.  ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దశాబ్దాలుగా బీసీలను నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో చేపట్టే జనగణనలో కులగణనను తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు.

## ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం.
## జాబ్ క్యాలెండర్లోనే డీఎస్సీ పోస్టులు.

అమరావతి ఇతర రాష్ట్రాల్లో కేజీబీవీ అడ్మిషన్లు జరగడం లేదు.. కానీ మన దగ్గర అడ్మిషన్లకు పోటీ ఉందని మంత్రి నారా లోకేష్ అన్నారు. . ఉన్నత విద్యలో ఇంజనీరింగ్ సహా పాలిటెక్నిక్, ఐటీఐ కూడా కీలకం. క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ఆధారంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు అనుబంధంగా వచ్చే ఏడాదిలోగా పనులు చేస్తామని అన్నారు.

## పాఠశాలల్లో శక్తి టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.



తిరుపతి  జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం మరియు సైబర్ అవగాహన పెంపొందించుటకు శక్తి టీం ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ రోజు దుర్గసముద్రం ప్రాంతంలోని జిఖ హై స్కూల్ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వహణపై సమగ్రంగా వివరించబడింది. పరీక్షల భయం, మార్కుల ఒత్తిడి వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎలా తట్టుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఆత్మహత్య వంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని, సమస్యలకు పరిష్కార మార్గాలు ఎన్నో ఉన్నాయని స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల కలిగే నష్టాలు, గుర్తుతెలియని వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకూడదని, సోషల్ మీడియా యాప్స్ (ఎనిబబిజీణతీజీఎ, ఈజీఇవఎనీనీని) అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరణాత్మకంగా తెలిపారు,సెల్ ఫోన్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల చదువుపై, ఆరోగ్యంపై కలిగే ప్రభావాలను ఉదాహరణలతో వివరించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల చట్టపరమైన శిక్షలు మరియు భవిష్యత్తుపై కలిగే తీవ్ర ప్రభావాలను తెలియజేస్తూ, డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1972, సైబర్ మోసాల నివేదికకు 1930, పోలీస్ హెల్ప్ లైన్ 112 వంటి అత్యవసర నంబర్ల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా మల్లంగుంట ప్రాంతంలోని బెన్నీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యార్థులకు గుడ్ టచ్  బ్యాడ్ టచ్ గురించి స్పష్టమైన అవగాహన కల్పించబడింది. పిల్లలు తమపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు.గుర్తుతెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండటం, ఇంటి చుట్టుపక్కల కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండటం, వారు ఇచ్చే తినుబండారాలు స్వీకరించకూడదని హెచ్చరించారు.చైల్డ్ అబ్యూస్, చైల్డ్ లేబర్ వంటి చట్టవిరుద్ధ చర్యలపై అవగాహన, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం, మొబైల్ గేమ్స్, తెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించడంతో పాటు . క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని సూచించారు.జిల్లా పోలీస్ శాఖ విద్యార్థుల భద్రత మరియు భవిష్యత్ శ్రేయస్సు దృష్ట్యా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఉంటుందని తెలిపారు.

## గురజాల లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోన్యాయవాదుల ర్యాలీ, కోర్టు విధులు బహిష్కరణ




గురజాల, కర్నూలు లో  ఓ కేసు విషయమై పోలీసుస్టేషను కు వెళ్లిన బార్ అసోసియేషన్ న్యాయవాది ఎం పవన్ కుమార్ పై దాడి చేసిన సి ఐ విక్రమసింహా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురజాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు ఆధ్వర్యం లో సోమవారం న్యాయవాదులు కోర్టు ప్రాంగణం నుండి మెయిన్ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కె వి నాగార్జున, బి ఎన్ వి హనుమంతరావు, కొంగర హరిసత్యనారాయణ, బారెడ్డి నాగిరెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, డి వి రాధాకృష్ణ మూర్తి, పి హుస్సేన్ ఖాన్, కె ప్రభుదాసు, కనకం ఆదినారాయణ, ఆచంట శ్రీనివాసరావు, జక్కా చెన్నకేశవరావు, చీతిరాల కోటేశ్వరరావు, ఎం ప్రసాదరావు, కత్తి చలమరాజు, కర్రా చిన కోటేశ్వరరావు, కావూరి రామకృష్ణ, నిమ్మల శ్యామలాదేవి, డి లింగరాజు, బి జ్ఞానసుందరి,  వై నరసింహారెడ్డి, సి హెచ్ సురేష్,  బుసా రామాంజనేయులు, సైదా, అనిల్, సి హెచ్ తిరుమలేశ్వరావు, కె నాగలక్ష్మి, ఝాన్సీ, కె మణిదీప్, పేరుపోగు సురేష్,  కె సువర్ణ కుమార్, జక్కా అనిల్, షేక్ నాగూర్ మస్తాన్, తాళ్లూరి సాల్మన్ రాజు, బి చిన సైదులు తదితరులు పాల్గొన్నారు .

## హైడ్రా పై మండిపడ్డ ఎమ్మెల్యే మాధవరం

కూకట్ పల్లి సున్నం చెరువు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు చేరాలని ఎమ్మెల్యేకు కాలని అసోసియేషన్ సభ్యులు మాధవరం కృష్ణరావుకు కాలనీ వాసులు పిర్యాదు చేసారు. దాంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మాజీ కార్పొరేటర్ సభిహ గౌసుద్దిన్ సున్నం చెరువును అభివృధి పనులను పరిశీలించారు.
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సున్నం చెరువులో ఉన్న భూమిని వదిలేసి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేస్తున్నరని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు అప్పగించే ధోరణిలో హైడ్రాధికారులు వున్నారు. సర్వేనెంబర్ 30లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులే 47 లక్షలతో ఫెన్సింగ్ వేశారు. అదే ప్రభుత్వ అధికారులు వేసిన ఫినిషింగ్ను తీసివేసి హైడ్రాధికారులు కాంగ్రెస్ నేతలకు కోట్ల రూపాయల భూములను అప్పగిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు నాయకులు అడిగితే స్పందించట్లేదు హైడ్రా కమిషనర్ రంగనాథ్ . హైదరాబాద్ లోని చెరువులను కుంటలను అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలవద్దని లైట్లను సైతం వెలగకుంట చేస్తున్నారు అధికారులని ఆరో?పించారు.
ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ఇబ్బందులు గురి చేయడంమేనా రేవంత్ రెడ్డి సర్కార్ పనితనం. 2017లో ప్రభుత్వ భూమిని రక్షించాలని అధికారులు పెన్సింగ్ వేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నేసి అధికారులను అడ్డంపెట్టుకొని కబ్జాలు దర్జాగా చేస్తున్నారు. పేదల ఇండ్లను కూల్చివేయడం పెద్దలకు ఆస్తులు కూడబెట్టడమేనా హైడ్రా అధికారుల దౌర్జన్యం. మూసీ నదిపై గాంధీ విగ్రహాన్ని కట్టడం కోసం 498 ఇండ్లను కూల్చేస్తారా...? ప్రభుత్వ భూములు ఉన్న చోట గాంధీ విగ్రహాన్ని నిర్మిస్తే ఏమవుతుంది. సున్నం చెరువులో కాంగ్రెస్ పార్టీ నేతలు కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.
 హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని పేదలను రోడ్డుపాలు చేయకండి. ప్రభుత్వ భూములను మూడు లక్షల కోట్ల రూపాయలు కాపాడమని చెప్పుకునే హైడ్రా కమిషనర్ రంగనాథ్ , సున్నం చెరువులో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కూడా చెరువులో కలిపి ఫెన్సింగ్ వేయాలి . కాంగ్రెస్ నేతలు కబ్జాలు చేస్తే దానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మద్దతు పలికితే బిఆర్ఎస్ పార్టీ సహించదు. హైడ్రా కమిషనర్ స్పందించకపోతే హైకోర్టుకైనా సుప్రీంకోర్టుకైనా వెళ్లి ప్రభుత్వ భూములను కాపాడుతాం ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు.

## రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం..!

### బిహార్‌లో సునీల్ నాయక్‌ను అరెస్టు చేసిన ఏపీ పోలీసులు
### బిహార్ కేడర్‌కు చెందిన సునీల్ నాయక్.. వైసీపీ హయాంలో డిప్యూటేషన్‌పై సీఐడీలో పనిచేసిన సునీల్ నాయక్.

 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిహార్ వెళ్లిపోయిన సునీల్ నాయక్.రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ పాత్రపై ఫిర్యాదు.కాగా క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపిఎస్ అధికారి పివి సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం (ఫిబ్రవరి 22) ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీ సునీల్ కుమార్ కస్టడీలో హింసించడం మరియు ప్రభుత్వం నుండి అనుమతి పొందకుండా బహుళ విదేశీ పర్యటనలకు వెళ్లడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.అగ్రిగోల్డ్ సహాయ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో సస్పెండ్ చేయబడిన ఐపీఎస్ అధికారిపై అవినీతి నిరోధక చట్టం కింద కూడా కేసు నమోదైంది. సాక్ష్యాలను నమోదు చేసే పరికరాల కొనుగోలులో సునీల్ కుమార్ అక్రమాలకు పాల్పడ్డారని కూడా ఆరోపణలు ఉన్నాయి.సమీక్ష కమిటీ సిఫార్సుల ఆధారంగా, ఫిబ్రవరి 24తో ముగియాల్సిన సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఆయన పదవీ విరమణ చేసే వరకు లేదా ఆయనపై నమోదైన క్రిమినల్ అభియోగాలను ముగించే వరకు పొడిగించింది.

## వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్ జగన్ ఇక వైసీపీ పతనమే.



బద్వేలు  తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్, నీ స్వార్థ రాజకీయం కోసం శ్రీవారిని వాడుకుంటున్నావ్ జగన్ ఇక మీ వైసీపీ పతనం మొదలైనట్లేనని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారుశాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన చాలా అభ్యంతకరం, సిగ్గు చేటనీ,శ్రీ వేంకటేశ్వరస్వామిని వైసీపీ రాజకీయాల్లోకి లాగడం, వాడుకోవడం భాధేస్తోందన్నారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకీ రారు, శ్రీవారిని రాజకీయంగా వాడుకోవడం మహా పాపమని చైర్మన్ అన్నారు.శ్రీ వేంకటేశ్వరస్వామిని నల్లరాయి అన్న నాస్తికుడు భూమన కరుణాకర్ రెడ్డి కీ టీ టీ డి చైర్మన్ ఇచ్చి వైసీపీ ఎంతో పాపం ముటకట్టుకుందని, భూమన హిందువు కాదని, ఆయన కూతురు వివాహం ఏ సాంప్రదాయం ప్రకారం చేశారో తిరుపతి, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. మరో వైసీపీ నేత టీ టీ డి చైర్మన్ ఉన్న వై వి సుబ్బారెడ్డి తిరుమలలో గోవిందనామం బదులు బైబిల్ చేత పట్టుకొని జగన్ రక్షకా అంటు తిరుగుతారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో దేవుళ్ళకు, దేవాళయాలకు రక్షణ లేకుండా చేశారని, తిరుమల దేవాలయ విద్యుత్ అలంకరణలో సిలువను చూపిస్తారు, టీ టీ డి బస్సు టికెట్ల పై అన్యమత ప్రచారం చేస్తారు, శ్రీ రాముడి తల తీసి ఎత్తుకెళుతారు,  దేవుడి రథం తగలబెడతారు ఆ మహా పాపం వల్లే వైసీపీ 11 సీట్లకు  పడిపోయింది. అయినా వైసీపీలో మార్పు రాలేదు, ఆ నాయకులకు బుద్ధి రాలేదని  ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో శ్రీవేంకటేశ్వరస్వామినీ పాంప్లేట్లలా మార్చి, కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకొని వైసీపీ ఎమ్మెల్సీ లు ప్రచారం చేయడం, ధర్నా చేయడం, గోవిందా, గోవిందా, జై జగన్ అంటు నినాదాలు ఇది మంచి పద్ధతి కాదని ప్రజలు విమర్శలు చేస్తే మళ్లీ బుకాయిస్తూ చెప్పులు వేసుకోలేదంటారు, అక్కడ మహిళా ప్రతినిధులు వారి ఇళ్లలో నిత్యం పూజలు చేస్తారు, వారికీ ఇది తప్పు అనిపించలేదా, చాలా భాధగా ఉందన్నారు. జగన్ ఒక వైపు రౌడీలను తయారు చేస్తూ, మరో వైపు దేవుళ్లను తిట్టేవాళ్ళను తయారు చేస్తున్నారనీ, జగన్ ఇటీవల మాట్లాడుతూ ఆచితూచి మాట్లాడాలని అంటున్నారని, మాట్లాడడం కాదు జగన్ ఆచి తూచి అడుగులు వేస్తే బాగుపడతావ్ అన్నారు. కొందరు వైసీపీ పిల్ల నాయకులు ఆసుపత్రి కీ, జైలుకు, తిన్నా, పడుకున్నా టీడీపీ నే గుర్తుకు వస్తుందన్నారు, మా ఉమ్మడి పాలన ప్రజా పాలన చేస్తున్నాం కాబట్టే మీకు భయమేస్తోంది, ఇది నిజం మీ వైసీపీ పతనం మొదలైందని సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నరసరావుపేట,  పల్నాడు జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పర్యవేక్షించారు. సోమవారం నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు తాగునీరు వంటి కనీస వసతుల్లో ఇబ్బంది కలగకూడదని అధికారులను ఆదేశించారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



రాయచోటి, ఫిబ్రవరి 23: రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని చురుగ్గా సాగుతున్న పలు దేవాలయాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో పలు ఆలయాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వము అటు శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన సొంత ఖర్చులతో పలు ఆలయాలకు విగ్రహాలను ఉత్సవమూర్తులను అందజేసి తెలిపారు .ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేవాలయాల అభివృద్ధికి విలువగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పనులు పూర్తయిన వెంటనే బిల్లులను కాంట్రాక్టర్లకు అందజేస్తున్నట్లు వివరించారు .చిన్నమండెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి.మౌర్యా రెడ్డి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకులు..ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు ఆలయ అర్చకులు ధర్మకర్తలు పాల్గొన్నారు.మండలంలోని సిబ్యాల గ్రామం లో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరిగిన వర వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసినటీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి . ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట సుధాకర్ మరియు మండల గ్రామ టిడిపి నాయకులు జాకిర్,మదన్ మోహన్,రాజు తదితరులు పాల్గొన్నారు..శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో సోమవారం మిన్నం రెడ్డి.మౌర్య రెడ్డి పాల్గొన్నారు వీరభద్ర స్వామిని మౌర్య రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అధికారులు మోరియా రెడ్డిని ఆలయ మర్యాదలతో సత్కరించారు బ్రహ్మోత్సవాలకు కర్ణాటక రాష్ట్ర భక్తులు మరియు ఆలయ అధికారులు. ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని కితాబు ట సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మదన్మోహన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె టీడీపీ మండలాధ్యక్షుడు మదన్మోహన్ మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని సరస్వతిపల్లె గ్రామం లో గల టిడిపి నాయకుడు బాబు ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి మరియు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పాచిపోయిన తందూరి రోటీలు..
## హోటల్ వద్ద ఉద్రిక్తత

రామంతాపూర్ హైదరాబాద్లోని రామంతపూర్ ల్యాండ్ మార్క్ హోటల్లో పాచిపోయిన తందూరి రోటీ వడ్డించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీనిపై ప్రశ్నించిన కస్టమర్ రోజాకు, యజమాని నిర్లక్ష్యంగా సమాధానమివ్వడంతో అర్ధరాత్రి హైడ్రామా చోటుచేసుకుంది. రోటీ తిని అస్వస్థతకు గురయ్యానని, బిర్యానీ కూడా నిల్వదే పెడుతున్నారని ఆమె ఆరోపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు డిమాండ్ చేశారు.

# మణిరత్నం సినిమాలో విజయ్ సేతుపతి

ఎమోషన్, లవ్ ఎంటర్టైనర్స్కు కేరాఫ్ అడ్రస్ లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం. విజయ్ సేతుపతితో రొమాంటిక్ డ్రామాపై లేటెస్ట్ బజ్ వైరల్ అవుతోంది. తొలుత ఈ చిత్రాన్ని కోలీవుడ్ స్టార్ శింబుతో తీస్తారనే ప్రచారం సాగింది. ఆ తర్వాత చియాన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ హీరోగా ఫిక్స్ అయినట్లు టాక్ వినిపించింది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది.ఈ రొమాంటిక్ డ్రామాలో విజయ్ సేతుపతి సరసన సాయి పల్లవి హీరోయిన్గా చేయబోతున్నారట. త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్ మెంట్ రావాల్సి ఉంది. మ్యూజిక్ లెజెండ్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తుండగా... ఈ మూవీకి ఆయన సాంగ్స్ కూడా కంపోజ్ చేయడం కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది.చెన్నైలోని పోలీస్ ఆఫీసర్ చుట్టూ ఈ స్టోరీ జరగనున్నట్లు తెలుస్తుండగా... బ్యూటిఫుల్ లవ్ స్టోరీ టచ్ కూడా ఇవ్వనున్నట్లు సమాచారం. సిటీ అమ్మాయికి, పోలీస్ ఆఫీసర్కు మధ్య జరిగే లవ్ స్టోరీనే మూవీ బ్యాక్ డ్రాప్ అని తెలుస్తోంది. కేవలం తమిళంలోనే తెరకెక్కించి ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్బింగ్ చేస్తారనే ప్రచారం సాగుతోంది.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విజయవాడ, ఫిబ్రవరి 23 రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష మొదలైంది. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇంటర్ బోర్డు ముందుగానే స్పష్టం చేయడంతో విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయి.ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 5,31,275 మంది, మంగళవారం నుంచి ప్రారంభమయ్యే రెండో సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 10,57,899 మంది విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ బోర్డు జవాబు పత్రాల్లో కొన్ని మార్పులు చేసింది. ఫస్టియర్ విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ వంటి కొన్ని ప్రధాన సబ్జెక్టులకు 32 పేజీల బుక్లెట్లు అందిస్తున్నారు. మిగిలిన సబ్జెక్టులకు, సెకండియర్ విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్లు ఇచ్చారు. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు.

ఈ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయి. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## ఏపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రికెట్ పోటీలు...

విజయవాడ, ఫిబ్రవరి 23 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నిత్యం బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు ఇప్పుడు కాసేపు రాజకీయాలకు విరామం ఇచ్చి క్రీడా మైదానంలోకి అడుగుపెట్టబోతున్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం, విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అసెంబ్లీ శాసనసభా పక్ష కార్యాలయాల్లో ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది.సభ్యుల ఆసక్తిని బట్టి క్రికెట్, క్యారమ్స్, చెస్, టెన్నిస్ వంటి పలు రకాల క్రీడలను ఈ పోటీల జాబితాలో చేర్చారు. తమకు నచ్చిన ఆటలో పాల్గొనేందుకు సభ్యులకు వెసులుబాటు కల్పించడమే కాకుండా, పోటీల్లో పాల్గొనే వారందరికీ ప్రభుత్వం తరపున ఉచితంగా టీ-షర్టులు, ట్రాకర్లను అందజేయనున్నారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై వాదోపవాదాలు చేసుకునే నేతలు, ఇప్పుడు మైదానంలో క్రీడాస్ఫూర్తిని చాటుకునేందుకు సిద్ధమవుతుండటం ఆసక్తిని కలిగిస్తోంది.ముఖ్యంగా ఈ క్రీడల్లో 'క్రికెట్' ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. క్రికెట్ పోటీల కోసం ప్రస్తుతం రెండు జట్లను సిద్ధం చేయగా, ఒక జట్టుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యం వహించనున్నారు. మరో జట్టుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కెప్టెన్గా వ్యవహరించనున్నారు. అయితే, క్రికెట్ ఆడేందుకు ఎక్కువ మంది సభ్యులు ఆసక్తి చూపిస్తే మాత్రం మూడో జట్టును కూడా రంగంలోకి దించే అవకాశం ఉంది. అలా మూడో జట్టు ఏర్పాటైతే, దానికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కెప్టెన్గా వ్యవహరించే అవకాశం ఉందని సమాచారం. రాజకీయ క్షేత్రంలో ప్రత్యర్థులను ఢీకొనే నేతలు, ఇప్పుడు మైదానంలో బ్యాట్, బాల్తో ఎలా అలరిస్తారో చూడాలని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 64 శాతం రిటర్న్స్

ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. కాస్త ఒడిదుడుకులు ఉన్నా, పెరుగుతూనే ఉన్నాయి. గతేడాది 64 శాతం వృద్ధిని నమోదు చేయగా, వెండి ఏకంగా 146 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపించింది. ఐదేళ్ల గణాంకాలను చూస్తే బంగారం స్థిరమైన వృద్ధిని కనబరిచింది. బిట్కాయిన్ 294 శాతం కంటే ఎక్కువ రాబడి ఇచ్చినప్పటికీ, దాని అస్థిరత చాలా ఎక్కువ. సంప్రదాయ ఇన్వెస్టర్లు ఎప్పుడూ బంగారాన్నే సురక్షితమైందిగా భావిస్తారు.

# 24రోజుల్లో సినిమా పూర్తి చేసిన వరలక్ష్మి శరత్ కుమార్



సినిమా బడ్జెట్ పెరగడానికి ప్రధాన కారణం, అనుకున్న సమయంలో షూటింగ్ పూర్తి కాకపోవడమే. పెరిగిపోయే పని దినాలే ప్రొడక్షన్ ఖర్చును అమాంతం పెంచేస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో వరలక్ష్మి శరత్కుమార్ అందరికీ షాక్ ఇచ్చింది. కేవలం 24 రోజుల్లో ఒక సినిమాను పూర్తి చేశారు.వరలక్ష్మి తొలిసారి మెగాఫోన్ పట్టుకుని చేసిన సినిమా 'సరస్వతి'. ఇందులో ఓ ప్రధాన పాత్ర పోషించడంతో పాటు, చెల్లాయి పూజతో కలిసి నిర్మాణ బాధ్యతలు కూడా తీసుకుంది. ఓ కొత్త దర్శకురాలిగా కేవలం 24 రోజుల్లో సినిమా పూర్తి చేయడం విశేషమే. అలాగని ఇది హడావిడిగా చుట్టేసిన సినిమాలా కనిపించడం లేదు. ప్రియమణి, ప్రకాష్ రాజ్, నాజర్, రాధిక, రావు రమేష్ వంటి పెద్ద తారాగణం ఉంది. ట్రైలర్ను కూడా థ్రిల్లింగ్గా కట్ చేశారు. గీత ఆర్ట్స్ విడుదలకు ముందుకు రావడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. వరలక్ష్మికి ఉన్న ఫేమ్ కారణంగా అన్నీ సకాలంలో సమకూరి ఉండవచ్చు. కాకపోతే మూడు వారాల వ్యవధిలో సినిమా పూర్తి చేయడం, అదీ ఫస్టైమ్ డైరెక్టర్గా అంటే.. వరలక్ష్మి స్పీడ్ను మెచ్చుకోవాల్సిందే. మార్చి6న ఈ సినిమా థియేటర్స్ లోకి వస్తోంది.

# మరోసారి కమల్, రజినీ కలిసారు



ఇద్దరు హీరోల సినిమాలో ఉండే మ్యాజిక్కే వేరు. అదే ఆ ఇద్దరూ సూపర్ స్టార్స్ అయితే, ఇద్దరూ మంచి ఫ్రెండ్స్ అయితే.. ఇక చెప్పేది ఏముంది? దుమ్ము దుమారమే. ఈ అరుదైన కాంబినేషన్ని నెల్సన్ క్రియేట్ చేస్తున్నాడు. రజనీకాంత్, కమల్ హాసన్తో ఓ సినిమా సెట్స్కి తీసుకెళ్లాడు. దీనికి సంబంధించిన ప్రోమో కూడా బయటకు వచ్చింది. రజనీ, కమల్, నెల్సన్, అనిరుథ్ ఈ ప్రోమోలో కనిపించారు. సాధారణంగా హీరోల మధ్య ఈగో క్లాషు ఎలా ఉంటాయి? ఇద్దరు హీరోలు కలిసి నటించినప్పుడు 'అసలు హీరో ఎవరు' అనే గొడవ ఎలా మొదలవుతుంది? అనేది చాలా సరదాగా, సెటైరికల్ గా చూపించాడు. కాస్ట్యూమ్స్, గాడ్జెట్స్.. వీటి విషయంలోనే ఇంత పేచీ పెడుతున్నారంటే, సెట్లో ఇంకెలా ఉంటారో అనే క్యూరియాసిటీ కల్పించాడు.

# డ్యాన్స్ తో ఆకట్టుకున్న నాని



నేచురల్ స్టార్ నాని హీరోగా భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'ది ప్యారడైజ్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. మూవీ నుంచి 'ఆయా షేర్' అనే పాట ప్రోమోను నాని రెండు జడల గెటప్లో మాస్ స్టెప్పులతో ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు.అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ కుమార్ సాహిత్యం అందించారు. అద్దుల జంగిరెడ్డి, అకునూరి దేవయ్య, అనిరుధ్ కలిసి ఆలపించారు. నిజానికి ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని భావించినా, కొత్త తేదీగా ఆగస్టు 21ని ఖరారు చేశారు. ఈ కొత్త విడుదల తేదీ సినిమాకు బాగా కలిసొచ్చే అంశం. ఓనం, మిలాద్-ఉన్-నబీ, రక్షా బంధన్ వంటి పండగలు వరుసగా ఉండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టేందుకు మంచి అవకాశం లభించనుంది. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు ఇంగ్లీష్, స్పానిష్, బెంగాలీ భాషల్లో కలిపి మొత్తం 8 భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ఉదయ్ పూర్ లో స్టార్ కపుల్



టాలీవుడ్ మోస్ట్ అడోరబుల్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం ఫిబ్రవరి 26న అంగరంగ వైభవంగా జరగనుంది. ఐటీసీ మొమెంటోస్ రిసార్ట్ లో వివాహ ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయ్-రష్మికలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇప్పటికే రాజస్థాన్లోని ఉదయ్పూర్ చేరుకున్నారు. సోమవారం సాయంత్రం నుంచే అతిథుల రాకతో అక్కడ సందడి మొదలు కానున్నట్లు సమాచారం. ఉదయం హల్దీ వేడుకతో అధికారికంగా ప్రీ-వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ప్రారంభం కానున్నాయి. ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఈ జంట ఫిబ్రవరి 22న సోషల్ మీడియా వేదికగా తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించారు. అభిమానులు ప్రేమతో పెట్టిన "విరోష్" పేరునే తమ వివాహ వేడుకకు "ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్" అని పేరు పెట్టారు.

# వన్ క్రోర్ క్లబ్

టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్, శివానీ నాగారం లేటెస్ట్ కామెడీ ఎంటర్టైనర్ 'హే బల్వంత్' మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు వచ్చిన మూవీ బాక్సాఫీస్ వద్ద డీసెంట్ కలెక్షన్స్ సాధించింది. 'హే బల్వంత్'కు వీకెండ్ బాగా వర్కౌట్ అయ్యింది. మూడు రోజుల్లో వరల్డ్ వైడ్గా రూ.5.93 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లు మూవీ టీం అఫీషియల్గా అనౌన్స్ చేసింది. రెండు రోజుల్లో రూ.4.16 కోట్లు కలెక్ట్ చేయగా ఒక్క ఆదివారమే రూ.1.77 కోట్లు కలెక్ట్ చేసింది. అటు ఓవర్సీస్లోనూ వసూళ్లు స్టేబుల్గానే ఉన్నాయి. వి201,777కు పైగా కలెక్ట్ చేసింది. ఫస్ట్ డే ఇండియావ్యాప్తంగా రూ.80 లక్షల నుంచి రూకోటి రూపాయిల వరకూ కలెక్షన్స్ వచ్చాయి.

# ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు

అదిలాబాద్, ఫిబ్రవరి 23 ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో సోమవారం ఉదయం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. శ్యాంపూర్ వద్ద ఇరుకు వంతెన వద్ద బస్సు అదుపుతప్పి వాగులో పడింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి ప్రయాణికులను బస్సు నుంచి బయటకు తీసి 108 కు ఫోన్ చేసి ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 32మంది ఉన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆర్టీసీ బస్సు కండక్టర్ చెయ్యి విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మరో 10 మందికి గాయాలయ్యాయి. ఇరుకు వంతెనలపై ప్రతి ఏడాది ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఇదే బ్రిడ్జి వద్ద పదుల సంఖ్యలో వాహనాలు పడినప్పటికీ అధికారులు వెడల్పు వంతెనల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఉట్నూర్ ఆసిఫాబాద్ రహదారి సైతం గుంతల మయంగా మారి రెండేళ్లుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు వంతెనలు ఉట్నూర్ ఆసిఫాబాద్ రహదారి గురించి కథనం ప్రసారం చేసింది. అప్పటికి కొంత మేర అధికారులు గుంతలు పూడ్చారు. కానీ భారీ వర్షాల కారణంగా మళ్లీ ఎక్కడిక్కడ రహదారులు గుంతల మయంగా మారాయి. ఇరుకు వంతెనలు అలాగే ఉన్నాయి. ఖీడః శాఖ, ప్రభుత్వం ఇప్పటికైనా ఇరుకు వంతెనలు కూల్చి వెడల్పు వంతెనల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం శ్యామ్పూర్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే మంత్రి స్పందించి ఆదిలాబాద్ జిల్లా ఆదికాకారులతో మాట్లాడారు. సహాయక చర్యలు, గాయపడిన ప్రయాణికులకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీశారు. తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆదిలాబాద్ జిల్లాలో ఉదయం ఉట్నూరు మండలం శ్యామ్ పూర్ లో అసిఫాబాద్ డిపోకు చెందిన టూ20ు 9369 ఆర్టీసీ బస్సు బ్రిడ్జి పై నుండి కింద పడడంతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాల పై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెల్లవారుజామున ఇరుకైన శ్యామ్ పూర్ బ్రిడ్జి పై ప్రొటెక్షన్ వాల్ లేకపోవడంతో ఘటన జరిగినట్లు ప్రాథమికంగా వెల్లడించారు.ఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ,ఎస్పీ తో పోన్ లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ గాయపడిన క్షత్రగాతులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటన స్థలంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ఆర్టీసీ అధికారులు ఆర్ఎం, డీఎంలు పర్యవేక్షిస్తున్నారు.

# లడ్డూ కల్తీపై మండలిలో చర్చ

విజయవాడ, ఫిబ్రవరి 23 తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఎనిమిదవ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను మంగళవారం సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు.అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యులుగా వారి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. “అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు” అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు చేయడం అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే తన విచారణను పూర్తి చేసి నివేదికను అందజేసింది. అయితే తమ తప్పేమీ లేదని, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు వాదిస్తున్న తరుణంలో... ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టబోయే నివేదికపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

# మా ఇద్దరి మధ్యే పోరాటం


చెన్నై, ఫిబ్రవరి 23 ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్పై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఢిల్లీ రాజకీయాలకు సంబంధించినవి కావని, రాష్ట్రంలోని అవినీతి, పాలనకు సంబంధించినవని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు విజయ్, స్టాలిన్ల మధ్య ప్రత్యక్ష పోరాటమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వెల్లూరు జిల్లా కొల్లమంగళంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో జరిగిన అంతర్గత సమావేశంలో ఆయన మాట్లాడారు.”స్పష్టంగా చెప్పాలంటే ఈ ఎన్నికలు విజయ్, స్టాలిన్ల మధ్య యుద్ధం. ఇది తమిళనాడు ప్రజలకు, అవినీతికి మధ్య... ప్రజలకు, లంచగొండితనానికి మధ్య... ప్రజలకు, డీఎంకే ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధం” అని విజయ్ అన్నారు. ఓటు తమ హక్కు అని, దానిని ఎవరూ కొనలేరని ఆయన స్పష్టం చేశారు.తమిళనాడు రాజకీయ పరిస్థితిని వివరిస్తూ ఆయన ఓ జల్లికట్టు ఎద్దు కథను ఉదాహరణగా చెప్పారు. “ఆ కథలో ఎద్దు తమిళనాడు రాజకీయ పరిస్థితికి ప్రతీక. దానితో పోరాడే అబ్బాయి కేవలం నేను కాదు, మనమందరం. మార్పు కోసం ప్రజలు ఆకలితో ఉన్నప్పుడు వారికి పరిష్కారాలు కావాలి కానీ భయం కాదు” అని వివరించారు.నెలవారీ కరెంట్ బిల్లుల హామీ ఏమైందని విజయ్ డీఎంకే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శాంతిభద్రతలు, మహిళల భద్రత, కొండ గ్రామాల్లో బస్సు సౌకర్యాల కొరత, వైద్య సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో అమ్మాయిలు, అబ్బాయిల భద్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.రాజకీయాల్లోకి రాకముందు, వచ్చిన తర్వాత తమ ఆస్తుల వివరాలను నేతలు ప్రకటించాలని ఆయన సవాల్ విసిరారు. తనను ‘స్నేహితుడు’ అని స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ... “నేనే మీ స్నేహితుడినైతే వివాదాల్లోకి నా పేరు ఎందుకు లాగుతున్నారు?” అని ప్రశ్నించారు. అవినీతిని వ్యతిరేకిస్తున్నందుకే అందరూ తనను టార్గెట్ చేస్తున్నారని, ప్రతి పోలింగ్ బూత్ విజయం సాధించే బూత్గా మారాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి క్యూఆర్ కోడ్ పాసులు ఉన్న 4,900 మందిని మాత్రమే అనుమతించారు.

## బంగారం ధరలకు కారణం అదే

ముంబై, ఫిబ్రవరి 23 ప్రపంచంలోని ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయని, పసిడి ధరల అనూహ్య పెరుగుదలకు ఇదే కారణమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని అన్నారు. వాటిని ఆర్బీఐ ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని తెలిపారు.బంగారం దిగుమతులపై తాము ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని వెల్లడించారు. బ్యాంకులు తమ కోర్ వ్యాపారంపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, అందులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని నిర్మలా సీతారామన్ కోరారు.అమెరికా టారిఫ్ అంశంపై కూడా ఆమె స్పందించారు. వివిధ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల ప్రభావం భారత్పై ఎలా ఉంటుందని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ అంశంపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుందని అన్నారు.

# కల్తీ పాలు తాగి నలుగురు మృతి..

## రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్



రాజమండ్రి, ఫిబ్రవరి 23కల్తీ పాల ప్రభావంతో రాజమహేంద్రవరంలో ప్రజలు చనిపోతున్నారన్న ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు వైద్యారోగ్య శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, మరణాలకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులందరికీ ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సహాయం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కల్తీ పాల ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు చేరడం స్థానికంగా కలకలం రేపుతోంది. కల్తీ పాల సరఫరాకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అధికారులను సూచించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాజమహేంద్రవరంలోని లాలాచెరువు చౌడేశ్వరినగర్ ప్రాంతంలో పాలు తాగడంతో కిడ్నీలు ఫెయిలై ప్రాణాలు పోతున్నాయి. ఇదివరకే ఇద్దరు చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్లో సోమవారం ఉదయం మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మృతులను రాధాకృష్ణమూర్తి (74), ఎన్. శేషగిరిరావు (72)గా అధికారులు గుర్తించారు. తాజా మరణాలతో కలిపితే మొత్తం నలుగురు వ్యక్తులు కిడ్నీలు ఫెయిలై చనిపోయారని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇదిరకే భాగిశెట్టి కనకరత్నం, తాడి కృష్ణవేణి అనే ఇద్దరు వృద్ధులు పాలు తాగడంతో కిడ్నీలు ఫెయిలై చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ 15వ తేదీ తర్వాత నుంచి ఒక్కొక్కరుగా అస్వస్థతకు లోనయ్యారు. వారిలో ఇదివరకే ఇద్దరు చనిపోగా, తాజాగా మరో ఇద్దరు చనిపోవడంతో స్థానికంగా ఆందోళన చెందుతున్నారు. చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 12 మంది వాంతులు, పొట్ట ఉబ్బడం, మూత్రవిసర్జన కాకపోవడం వంటి తీవ్రమైన లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరారు. పలు ఆస్పత్రుల్లో చేరి బాధితులు చికిత్స పొందుతున్నారని, కిడ్నీ ఫెయిలై చనిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో పూర్తి స్థాయిలో వివరాలు వెల్లడిస్తామన్నారు. బాధితులలో 60 ఏళ్లు పైబడిన వృద్ధులతో పాటు ఐదు నెలల పసికందు, మూడేళ్ల బాలుడు ఉన్నాడు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. బాధితులందరికీ కోరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే వ్యక్తి పాలు పోస్తున్నట్లు అధికారులు గుర్తించారు. శివరాత్రి రోజున పాలు, పెరుగు చేదుగా ఉన్నాయని బాధితులు తెలిపారు. కల్తీ పాలు తాగడమే వారి అనారోగ్యానికి కారణమని బాధితులు చెబుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు నిందితుడు గణేష్ను అదుపులోకి తీసుకున్నారు. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను ఇప్పటికే టాక్సికాలజీ పరీక్షల నిమిత్తం పంపించారు. ఆ నివేదికలు వచ్చిన తరువాతే కిడ్నీలు ఫెయిల్ కావడానికి, వారి మరణాలకు ఆ పాలు కారణమా లేదా వేరే కారణాలు ఉన్నాయా అనేది తేలనుంది.

అసలేం జరిగిందంటే...

రాజమండ్రిలోని లాలాచెరువు ప్రాంతంలో ఒకేసారి పలువురు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలవ్వడం తీవ్ర కలకలం రేపుతోంది.. బాధితులకు కిడ్నీలు పాడైనట్లు తెలుస్తోంది.. దీనంతటకి కల్తీపాలే కారణమన్న అనుమానాలు బాధితులు వ్యక్తం చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం అయిన రాజమహేంద్రవరంలో ఒకేసారి అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారు.రాజానగరం మండలం లాలా చెరువు ప్రాంతంలో బాధితులు ఎక్కవగా ఉండగా వారిలో చాలా మంది ఇప్పటికే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. ఈ విషయం ఆదివారం వెలుగులోకి రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది.. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక అధికార యంత్రాంగం దీనిపై చర్యలు చేపట్టింది.. స్థానిక అధికారులు బాధితుల నుంచి వివరాలు సేకరించి చాలా మంది అనరోగ్యం పాలవ్వడం వెనుక కారణాలపై విచారణ చేపట్టారు.. స్థానిక చౌడేశ్వర నగర్, దివాన్ చెరువు లోని స్వరూప్ నగర్ లో బాధితులు అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. వారిలో కొందరికి కిడ్నీలు పాడైనట్లు తెలుస్తోంది. రాజమండ్రి లోని లాలాచెరువు ప్రాంతంలో ఒకేసారి 14 మందికి పైగా అనారోగ్యం పాలవ్వగా వారిలో కొందరు ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది.. వీరంతా కిడ్నీ సంబందిత సమస్యతోనే సతమతమవుతున్నట్లు ఆ ఆసుపత్రి వైద్యులు రక్త పరీక్షల ద్వారా నిర్ధారించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.. ఇదిలా ఉంటే కడ్నీ సంబంధిత సమస్యతోనే రెండు రోజుల క్రితం బాసెట్టి కనకదుర్గ (76) మృతి చెందిందని కుటుంబికులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇదే సమస్యతో మరో వృద్ధురాలు తాడి కృష్ణవేణి మృతిచెందిందని తెలుస్తోండగా ఈమె కాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెండంతో ఒక్కసారిగా స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.లాలాచెరువు సమీప ప్రాంతాల్లో పలువురు అనారోగ్యానికి గురికావడంపై అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టారు.. అయితే దీనిపై బాధిత కుటుంబికులు వారు రోజూ పోయించుకునే పాలుపై అనుమానం వ్యక్తం చేశారు. కోరుకొండ ప్రాంతం నుంచి గణేష్ అనే వ్యక్తి ప్రతీరోజూ మోటారు సైకిల్పై పాలు తెచ్చి అమ్ముతాడని, గత సోమవారం నుంచి ఈ పాలు తాగిన వారిలో ఎక్కవ మంది వృద్ధులు తీవ్ర అనారోగ్యం పాలయ్యారని స్థానికులు చెబుతున్నారు. ఈ పాలు తాగిన వారిలో కొంత మందికి అకస్మాత్తుగా కిడ్నీలు ఫెయిల్ అయ్యి ఆసుపత్రి పాలయ్యారని వారిలో ఇద్దరు మృతిచెందారని వారి కుటుంబికులు తెలిపారు. రాజమహేంద్రవరంలోని లాలాచెరువు, చౌడేశ్వరినగర్, స్వరూప నగర్ ప్రాంతంలో అకస్మాత్తుగా అనారోగ్యంపాలవ్వడం వెనుక కల్తీ పాలే కారణమని ప్రాథమికంగా బాధితుల ద్వారా వివరాలు సేకరించిన అధికారులు ఆదిశగా విచారణ చేపట్టారు.. ఇద్దరు మృతికి, అనేక మంది అనారోగ్యం పాలవ్వడం కు కారణంగా భావిస్తున్న పాలు శాంపిల్స్ను సేకరించి ల్యాబ్కు పంపించారు.. ప్రస్తుతం కల్తీ పాలుపై దర్యాప్తు జరుగుతుండగా కోరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు..

# రఘురామ టార్చర్ కేసులో ట్విస్టులు

విజయవాడ, ఫిబ్రవరి 23 ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బిహార్ క్యాడర్కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ను ఏపీ పోలీసులు బిహార్లో అదుపులోకి తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డిప్యుటేషన్పై ఆంధ్రప్రదేశ్కు వచ్చిన సునీల్ నాయక్, సీఐడీ డీఐజీగా సేవలు అందించారు. ఆ సమయంలో అప్పటి నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజును కస్టడీలో వేధించారనే ఆరోపణలపై గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదైంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సునీల్ నాయక్ తిరిగి తన హోం క్యాడర్ అయిన బిహార్ సర్వీస్కు వెళ్లిపోయారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ఆయన పాత్రపై విచారణ జరిపేందుకు ఏపీ పోలీసులు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, సునీల్ నాయక్ స్పందించలేదు. కేసు విచారణకు సహకరించకపోవడంతో, ఏపీ పోలీసు టీం బిహార్కు వెళ్లి ఆయనను అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు అధికారులపై విచారణ కొనసాగుతుండగా, ఐపీఎస్ అధికారి అరెస్ట్ కావడం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది.

రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు వివాదం ఏంటీ..

రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు రాష్ట్ర రాజకీయాల్లో, న్యాయ వ్యవస్థలో వివాదాస్పదమైన అంశాల్లో ఒకటిగా నిలిచింది. 2021 మే నెలలో అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో, రాజద్రోహం ఆరోపణలపై అప్పటి నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు (ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్)ను ఏపీ సీఐడీ పోలీసులు హైదరాబాద్లోని ఆయన నివాసంలో అరెస్టు చేసి గుంటూరుకు తరలించారు. అయితే, కస్టడీలో ఉన్న సమయంలో తనపై సీఐడీ అధికారులు భౌతిక దాడికి పాల్పడ్డారని, బూట్లతో తన్నారని, తన కాళ్లపై కొట్టారని రఘురామ సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ హాస్పిటల్లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో ఆయన పాదాలపై గాయాలు ఉన్నట్లు డాక్టర్లు తేల్చడంతో ఈ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది.రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత, 2024 జూలైలో రఘురామ కృష్ణరాజు గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్లో తనపై జరిగిన హింస జరిగిందని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మాజీ ఏసీబీ డీజీ పీవీ సునీల్ కుమార్, మాజీ సీఐడీ డీఐజీ సునీల్ నాయక్, నాటి సీఐడీ చీఫ్ పి. సీతారామాంజనేయులపై హత్యాయత్నం, కుట్ర, కస్టోడియల్ టార్చర్ వంటి తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. పోలీసుల విచారణలో భాగంగా ఈ ఘటన వెనుక ఉన్న ఉన్నతాధికారుల పాత్రను నిర్ధారించేందుకు దర్యాప్తు సంస్థలు దర్యాప్తు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే నోటీసులకు స్పందించని ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ను తాజాగా బిహార్లో అదుపులోకి తీసుకోవడం ఈ కేసులో కీలక మలుపుగా మారింది

సునీల్ కుమార్ సస్పెన్షన్

రాష్ట్రానికి చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి. సునీల్ కుమార్ (1993 బ్యాచ్) సస్పెన్షన్ను పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ ఓ అప్పీల్) రూల్స్, 1969లోని రూల్ 3(3) ప్రకారం ఈ సస్పెన్షన్ పొడిగింపు వర్తిస్తుందని అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయనపై ఉన్న క్రిమినల్ కేసు విచారణ పూర్తయ్యే వరకు లేదా ఆయన పదవీ విరమణ తేదీ అయిన 30 జూన్ 2026 వరకు.. ఈ రెండింటిలో ఏది ముందుగా వస్తే ఆ గడువు వరకు సునీల్ కుమార్ సస్పెన్షన్ కొనసాగుతుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

అసలేం జరిగింది..

గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నం. 187/2024 కేసు దర్యాప్తు ప్రస్తుతం కొనసాగుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్గా పనిచేసిన సమయంలో, అప్పటి నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుపై జరిగిన కస్టోడియల్ టార్చర్ (పోలీసు కస్టడీలో వేధింపులు) ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. ఈ కేసులో ఆయనపై తీవ్రమైన క్రిమినల్ సెక్షన్లు ఉన్నాయి. దర్యాప్తు జరుగుతున్న ఈ కేసు ఆయన సర్వీస్ హోదాతో నేరుగా సంబంధం కలిగి ఉన్నందున, పీవీ సునిల్ కుమార్ను సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాధారాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.సునీల్ కుమార్ గతంలో సీఐడీ అడిషనల్ డీజీగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ఆయనపై వచ్చిన ఫిర్యాదులు, ముఖ్యంగా కస్టోడియల్ హింసకు సంబంధించిన ఆరోపణలు ఆయన కెరీర్లో పెద్ద మలుపుగా మారాయి. ప్రస్తుతం ఈ కేసు ఏసీబీ కోర్టు పరిధిలో విచారణలో ఉంది. దర్యాప్తు పారదర్శకంగా సాగేందుకు వీలుగా ఆయన సస్పెన్షన్ను పొడిగించడం పరిపాలనాపరంగా అనివార్యమని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది.సునీల్ కుమార్ అనుమతి లేకుండా 2020 నుంచి 2024 మధ్య విదేశాలకు వెళ్లారని ఆరోపణలు వచ్చాయి. సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించారంటూ ఏపీ ప్రభుత్వం గతంలో చర్యలు చేపట్టింది. వైసీపీ హయాంలో సీఐడీ డీజీగా పనిచేసిన సమయంలో రఘురామ కృష్ణంరాజును అరెస్టు చేసి విచారణ పేరిట అధికారులు తనను కొట్టారని, హత్యాయత్నం చేశారని రఘురామ ఫిర్యాదు చేశారు. గుంటూరు నగరపాలెం పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు. అగ్రి గోల్డ్ నిధులు దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది.

పూర్త స్థాయిలో విచారణ జరగాలి

రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు.బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు.ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# పెద్దపులి బారిన పడకుండా అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి

## సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాబలం దినపత్రిక (చందుర్తి)** ఫిబ్రవరి-23రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి -మోత్కురావుపేట గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్న తరుణంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపులి యొక్క పాదముద్రలను అటవీ శాఖ అధికారులు గుర్తించినట్లు విప్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి పలు సూచనలు చేశారు. మోత్కురావుపేట నుండి చందుర్తి జంగల్ రోడ్డు గుండా వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో ప్రయాణించకుండా సూర్యుడు అస్తమించే లోపు గమ్యాన్ని చేరుకోవాలని ప్రజల్లో పెద్దపులి భయం నెలకొన్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తుల భద్రత దృశ్య సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పశువులను సురక్షిత ప్రదేశాల్లో కట్టివేయాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 23:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు (150) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పిగా,కళాకారుడిగా ప్రభుత్వాలు అడిగితే కచ్చితంగా నా తోడ్పాటు ఉంటుంది-ఎమ్.వి.రమణారెడ్డి శిల్పి, కళాకారుడు

# కళాకారులకు రాజకీయ రంగు పులమడం నీచమైన చర్య




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహాత్మా గాంధీ బారీ పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ ఇటీవల వార్తలో ప్రాధాన్యత పొందిన విషయం విగ్రహ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ విషయం మీకందరికీ విధితమే.మా కుటుంబం కూడా మధు పార్క్ రిడ్జ్ నివసిస్తున్న నాలుగు వందల యాభై కుటుంబాల్లో ఒకరం.ఈ సందర్భంలో ఈ నెల 21వ తేదీన ఒక ప్రముఖ పత్రిక లో హైదరాబాద్ ఎడిషన్ మొదటి పేజీలో నా అనుమతి లేకుండా, నేను ఎప్పుడూ చేయని వ్యాఖ్యలను చేసినట్టుగా, అలాగే కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పేర్లను ప్రస్తావించినట్టుగా తప్పుడు మరియు అసత్య కథనం ప్రచురించబడినది. సదరు ప్రచురణ పూర్తిగా నిరాధారమైనది. వాస్తవాలకు విరుద్ధమైనది. నా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉన్నది.ఈ తప్పుడు కథనాలను, సోషల్ మీడియా వేదికగా నాపై వస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాను. కచ్చితంగా ఈ ప్రభుత్వం,ఆ ప్రభుత్వం అనకుండా ఏ ప్రభుత్వానికైనా ప్రభుత్వాలు తీసుకునే అభివృద్ధి నిర్ణయాల్లో అవసరం ఉంటే నా వంతు పాత్రను నిర్మొహమాటంగా పోషిస్తూ వారికి తోడ్పడతా. కళాకారుడు అయిన నాకు రాజకీయ రంగు పులమడం మానుకోవాలి. అవసరమైతే చట్టపరంగా సోషల్ మీడియా వేదికగా ఇలాంటి అసత్య ప్రచారాలు చేసే వారిపై పోరాడుతా.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమం ఎర్రన్నాయుడు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన టిడిపి నేతలు

విజయవాడ : టిడిపి సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమం సోమవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ , ఏపీ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ లతో పాటు టిడిపి నాయకులు ఎర్రన్నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు అందరి వాడంటూ దివంగత టిడిపి నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సేవలను కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన కొద్దిమందిలో ఎర్రన్నాయుడు ఒకరని పేర్కొన్నారు.. సుదీర్ఘ కాలంపాటు శ్రీకాకుళం ఎంపీగా పదవీ బాధ్యతలు చేపట్టి...కేంద్ర మంత్రిగా వ్యవహరించారని , మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారని గుర్తుచేశారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలుగుదేశంలోనే వుండి ప్రజా సేవలోనే గడిపిన ఎర్రన్నాయుడు స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. నిత్య కృషీవలుడిగా పేరుపొందిన ఎర్రన్నాయుడ్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేస్తామన్నారు. ..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, యెర్నేని వేదవ్యాస్, పామర్తి కిషోర్ బాబు , జి.వి.నరసింహారావు, అబీద్ హుస్సెన్, కామా వెంకట నరసింహారావు, టిడిపి మహిళ నాయకులు సయ్యద్ గౌసియా, నాగరత్నంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ప్రతినిధి ( ఫిబ్రవరి 23)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో సోమవారం రోజున భక్తుల రద్దీ అధికమైంది మన రాష్ట్ర నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడి స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కు చెల్లించుకున్నారు.



# సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి ప్రజాబలం ప్రతినిధి 23** ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య వెలుగు క్యాలెండర్ ను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ఆవిష్కరించారు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో పాటు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి శోభారాణి జిల్లా రెవెన్యూ స్పెషల్ అధికారి జయమ్మ సూర్య వెలుగు దినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎం చెన్నయ్య ప్రజా లక్ష్యం దినపత్రిక జిల్లా ప్రతినిధి గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన...సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) ఫిబ్రవరి 23:**మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శు భసందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శు భాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు. కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లని, కూకట్ పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాల అరికట్టాలని, రోడ్ల మరమత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

విజయవాడ భారతీయజనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ పివిఎన్ మాధవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపికృష్ణ ఆదేశాల మేరకు బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఓబీసీమోర్చా అధ్యక్షులు కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆధ్వర్యంలో శ్రీ సంత్ గాడ్గే బాబా గారి 150 వ జయంతిని పురస్కరించుకొని (23-2-2026)సోమవారం ఉదయం 8 గంటలకు కృష్ణలంక దోబిఘాట్ విజయవాడ నందు భారతీయజనతాపార్టీ నాయకులు సంత్ గాడ్గే బాబాగారి చిత్రపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి ,దోబిఘాట్ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ,తదనంతరం దోబిఘాట్ లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న రజక కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ 20 వ శతాబ్దపు సంఘ సంస్కరణ ఉద్యమానికి సహకరించిన గొప్ప వ్యక్తులలో బాబా గాడ్గే ఒకరని. కానీ చరిత్రకారులు అతనికి తగిన ప్రాధాన్యత ఇవ్వ లేదని, మహారాష్ట్రలోని షెంగావ్ అనే చిన్న పల్లెటూరులో కులవృత్తి చేసుకొని జీవించే రజక కుటుంబంలో 1876 ఫిబ్రవరి 23న జన్మించిన దేబుజీ ఝింగ్రాజీ జనోర్కర్ కాలగమనంలో గాడ్గే బాబా అయ్యారని,ఈయన బాల్యం పేదరికపు కష్టాలతో మొదలైందని, ఆధ్యాత్మిక భావనతో పేదరికాన్ని అనుభవిస్తూ కూడా పేదల పక్షాన నిలబడిన గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గే గారని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ కే శ్రీనివాస్ బాబు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్ పట్నాయక్, మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చోరగుడి శివ లలిత, ఓబీసీ మోర్చా ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ కేతనబోయిన హనుమంతరావు ,ఔఖీ జిల్లా ఃఏఖ ప్రధాన కార్యదర్శి కోలపల్లి గణేష్ ,బిజెపి కృష్ణలంక మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్ సీనియర్ నాయకులు లాకా వెంగళరావు యాదవ్,వాసపల్లపురాజు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట వాసికి జీవనాధారంగా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ.



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అన్న సంకల్పాన్ని,మరోసారి కార్యరూపంలో చూపిస్తూ, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,గంజి మల్లేశంకు,ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను, అందజేశారు,జోగిపేట16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం, దీర్ఘకాలంగాతీవ్రమైన,ఊపిరితిత్తుల,వ్యాధితో బాధపడుతూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం, మంత్రి దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు, ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసి, ప్రతినెలా రూ10, వేల వ్యయంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్ అద్దెకు తీసుకుంటున్న, కుటుంబానికి మంత్రి అండగా నిలిచారు,మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోమవారం, మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా గంజి మల్లేశం, కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్‌ను, అందజేశారు,ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ చర్య మరోసారి స్పష్టం చేసింది,ఈ సందర్భంగా గంజి మల్లేశం, కుటుంబ సభ్యులు మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు,

## జోగిపేట వాసికి జీవనాధారంగా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ.



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అన్న సంకల్పాన్ని,మరోసారి కార్యరూపంలో చూపిస్తూ, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,గంజి మల్లేశంకు,ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను, అందజేశారు,జోగిపేట16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం, దీర్ఘకాలంగాతీవ్రమైన,ఊపిరితిత్తుల,వ్యాధితో బాధపడుతూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం, మంత్రి దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు, ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసి, ప్రతినెలా రూ10, వేల వ్యయంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్ అద్దెకు తీసుకుంటున్న, కుటుంబానికి మంత్రి అండగా నిలిచారు,మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోమవారం, మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా గంజి మల్లేశం, కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్‌ను, అందజేశారు,ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ చర్య మరోసారి స్పష్టం చేసింది,ఈ సందర్భంగా గంజి మల్లేశం, కుటుంబ సభ్యులు మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు,



## సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసి అందచేత

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రజలంటే ప్రాణం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 23(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం రాష్ట్ర సీనియర్ నాయకులుగూడెం రాములు యాదవ్ ,కృషికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు మర్పల్లి గ్రామానికి చెందిన కటిక జావిద్ ఖురేషి అనారోగ్యంతో వైద్య చికిత్స కోసం పంజాగుట్ట హైదరాబాదులోని నిమ్స్ లో చికిత్స పొందుతుండగా ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2,00,000 (రెండు లక్షలు) ఎల్ఓసి మంజూరు చేయగా సోమవారం మినిస్టర్ క్వార్టర్స్ లోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో బాధితుడికి రాష్ట్ర సీనియర్ నాయకులుగూడెం రాములు యాదవ్ ,చేతులమీదుగా ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సహాయం మంజూరు కావడంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ కీలక పాత్ర పోషించారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ కృషి ఫలితంగానే ఎల్ఓసి త్వరితగతిన మంజూరైందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అత్యవసర సమయంలో అండగా నిలిచి వైద్య సహాయం అందేలా చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారుప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని, ఇలాంటి సేవలు కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు జీవితంలో మరిచిపోని సహాయం చేశారని కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## దైవదర్శనం కోసం గుడికి వెళ్లిన వారిపై దాడులు చేయడం హేయమైన చర్య

## బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్




**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ( ఫిబ్రవరి -23)**నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడి హేయమైన చర్య అని సోమవారం రోజున బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగల్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో దైవదర్శనానికి వెళ్లిన చాకలి (రజక) వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వారిపై రెడ్డి వర్గానికి చెందిన వారు వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని కుల వివక్షతో మహిళలను పురుషులను చితకబాదుడమే కాకుండా కనీసం కనికరం లేకుండా రెండు నెలల పసికందును చంపడం మనుషులు చేసే పని కాదని రాక్ష తత్వంగా చేశారని కేవలం కుల అహంకారంతో చేశారని పసికందు మరణానికి కారణమైన వారిపై వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని వారికి శిక్ష పడేలా చేయాలని ముఖ్యమంత్రి కుల వివక్ష పై ఉక్కు పాదం మోపి గ్రామాల్లో కుల వివక్ష పై బలహీన వర్గాల ఆత్మగారం దెబ్బతినకుండా చూడాలని వారన్నారు.

## మర్పల్లి లో విజయవంతంగా ముగిసిన కాంప్లెక్స్ సమావేశాలు




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 23(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంలో రెండు రోజుల కాంప్లెక్స్ సమావేశాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సమావేశాలలో ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ మరియు మిడ్ లైన్ పరీక్షఫలితాల గురించి మరియు ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్ 1 , 2లకు సంబంధించిన ఫలితాలపై చర్చించడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంజలయ్య , మాట్లాడుతూ మూడవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించే ఎఫ్ ఎల్ ఎస్ పరీక్షలో మండలంలోని విద్యార్థులందరూ ఎఫ్ ఎల్ ఎస్ కు సంబంధించిన అన్ని సామర్థ్యాలను సాధించేట్టుగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెలిపారు మండలంలో విధులు నిర్వహిస్తున్నటువంటి ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ,వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని తద్వారా ప్రజల్లో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉపాధ్యాయుల నమ్మకం కలిగించాలని సూచించడం జరిగింది.అదేవిధంగా కాంప్లెక్స్ సమావేశాలలో నేర్చుకున్న విషయాలను పాఠశాలల్లో ఆచరణ లో పెట్టాలని సూచించడం జరిగింది. కాంప్లెక్స్ సమావేశాలను పురస్కరించుకొని మండలంలో ఆర్పీలుగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.అంజయ్య , కాంప్లెక్స్ జాయింట్ సెక్రెటరీ సుకుమార్ , ఆర్పీలు, ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొనడం జరిగింది అని తెలిపారు

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## మొత్తం 154 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్లజిల్లా, ఫిబ్రవరి – 23 (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షలు, జరిమానాలు

### రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 23 (ప్రజా బలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొన్న సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృతంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా గడిచిన 20 రోజులలో సబ్ డివిజన్ పరిధిలో 364 మనీదిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొన్న పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం నిలువ చేసిన వ్యక్తిపై కేసు నమోదు ఇన్స్పెక్టర్ వీరప్రసాద్




**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ( ఫిబ్రవరి-23)**వేములవాడ పట్టణంలోని అక్రమంగా నిలువ ఉంచిన మద్యాన్ని వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా మద్యం సీసాలు టిన్ లు స్వాధీనం చేసుకున్నామని మొత్తం 120.4 లీటర్ల మద్యం వాటి అంచనా విలువ సుమారు 54589/- రూపాయలు ఉంటుందని మద్యాన్ని తరలించిన వ్యక్తి కోలా మారుతి పై కేసు నమోదు చేశామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబాద్ ప్రభంజనం

## 35 పతకాలతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం విజేతలను అభినందించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో ఈ నెల 17న నిర్వహించిన తొలి రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాల గల పిల్లల క్రీడా పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ









కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వివిధ విభాగాల్లో సమిష్టి ప్రతిభతో మొత్తం 35 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా విజేత విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి, క్రీడల్లో మరింత రాణించాలని ప్రోత్సహించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, క్రీడల్లో వారు సాధించిన ఈ విజయం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఉంటే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా రాణించగలరని పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 26 మంది విద్యార్థులు ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్నప్పటికీ తమ ప్రతిభను నిరూపించుకుంటూ రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాన్ని సాధించడం విశేషమని అభిప్రాయపడ్డారు.విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కోచ్‌ల సహకారం కీలకమని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొనేలా అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు తిరుపతి, రఘు రమణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలిజిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 98 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత, ఈడీ?ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డైరెక్టర్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 23 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికిరాజన్న సిరిసిల్ల జిల్లా. తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## కామారెడ్డి జిల్లా సోమవారంప్రజావాణి కి 83 దరఖాస్తులు జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 83 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పేమెంట్ రాలేదని, పంచాయితీ, drdo, dwo తదితర వాటి దరఖాస్తులను స్వీకరించి అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి, పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించడం జరిగింది జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా సోమవారంజిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం, CCI ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.రైతులు తమ పత్తిని ఈ నెల ఫిబ్రవరి 27 లోపు సమీప కొనుగోలు కేంద్రాలలో విక్రయించవలసిందిగా కోరడమైనది. ఈ గడువు తర్వాత పత్తి కొనుగోళ్లకు మరే విధమైన పొడిగింపు ఉండదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పత్తిని నిర్ణీత గడువులోపు విక్రయించగలరని కలెక్టర్ తెలిపారు.

# రానున్న గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రాబోయే గోదావరి నది పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే సంబంధిత అధికారులు అందరితో, పుష్కరాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించినట్లు వివరించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, పుష్కర ఘాట్ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఘాట్ ల నిర్మాణం, నీటి వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో డిపిఓ శ్రీనివాస్, నీటిపారుదల ఈఈ అనిల్, జెడ్పీ సీఈవో గోవింద్, ఈఈ ఆర్ డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్నందున విద్యార్థులకు నీటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పన పనులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, అంగన్వాడి భవన నిర్మాణ పనులు, మండల ప్రత్యేక అధికారులు పరిశీలిస్తూ, నిర్మాణాల ప్రగతి, నాణ్యత పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com